జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 23 అక్టోబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 226 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , భాద్రపద మాసము , తిథి: అమావస్య - 21:20:56 వరకు నక్షత్రంహస్త - 21:42:57 వరకు కరణంచతుష్పాద - 09:25:49 వరకు, నాగవ - 21:20:56 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 22:01:52 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

బరాటాంగ్ బురద అగ్నిపర్వతానికి యునెస్కో గుర్తింపు

తాత్కాలిక జాబితాలో మరో 3 అద్భుత ప్రాంతాలు!

భారత వారసత్వ సంపదకు అంతర్జాతీయ గుర్తింపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): భారతదేశ చారిత్రక, సాంస్కృతిక, భౌగోళిక వైభవానికి అంతర్జాతీయ స్థాయిలో మరో గుర్తింపు లభించింది. ఐక్యరాజ్యసమితికి చెందిన విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ప్రపంచ వారసత్వ

మిగతా 2లో..

నేడు దక్షిణాది రాష్ట్రాల పోలీసు సమన్వయ కమిటీ భేటీ

టీజీఐసీసీసీలో నిర్వహించనున్న సమన్వయ సమావేశం

హైదారాబాద్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): దక్షిణాది రాష్ట్రాల మధ్య పోలీసు సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, అంతర్రాష్ట్ర నేరాల నియంత్రణకు ఉమ్మడి కార్యాచరణ రూపొందించడమే

మిగతా 2లో..

ప్రపంచానికి ఆశాకిరణం ప్రధాని మోదీ..

- పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ప్రశంసలు!
- మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం గర్వంగా ఉంది
- ఇరుదేశాల మధ్య ప్రయోజనకరమైన భాగస్వామ్యం
- రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాల్లో సహకారం
- యూరప్‌కు భారత్‌కు మధ్య వారధిగా పోలాండ్
- పోలాండ్ ప్రధానమంత్రి డొనాల్డ్ టస్క్ వెల్లడి
- చారిత్రక అనుబంధాలను గుర్తుచేసుకున్న మోదీ
- న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఇరువురి భేటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై పోలాండ్ ప్రధానమంత్రి డొనాల్డ్ టస్క్ ప్రశంసలు కురిపించారు. భారత్ వంటి శక్తిమంతమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీ ప్రపంచానికి ఆశాకిరణంగా నిలుస్తున్నారని కొనియాడారు. భారత్, పోలాండ్ గత 35 ఏళ్లలో సాధించిన ఆర్థిక అభివృద్ధి, వేగవంతమైన పురోగతిని ప్రస్తావించారు. అక్టోబర్ 22న న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో మోదీ, టస్క్ నేతృత్వంలో ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య చర్చలు జరిగాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో టస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీని తన స్నేహితుడిగా చెప్పుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భారత్, పోలాండ్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్చలు

మిగతా 2లో..

కశ్మీర్ ముమ్మాటికీ భారతదేశానిదే

యూకే పార్లమెంటులో తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్ భారత యూనియన్‌లో (భారత సమాఖ్య) అధికారికంగా విలీనమైన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసే విలీన దినోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో బ్రిటన్ పార్లమెంటులో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. జమ్మూకశ్మీర్‌పై భారతదేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను బలపరుస్తూ యూకే పార్లమెంట్ సభ్యులు ఒక ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టారు. ఇదే

మిగతా 12లో..

సౌదీలో మళ్లీ డ్రోన్ దాడులు

దాడుల్లో ముగ్గురు మృతి

మరో ఎనిమిది మందికి గాయాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): సౌదీ అరేబియాలో చమురుక్షేత్రాలు, విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగుతున్నాయి. హూతీ రెబల్స్‌తో పోరాటం నేపథ్యంలో చోటుచేసుకున్న రెండు వేర్వేరు ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. సౌదీ ప్రభుత్వ రంగ దిగ్గజం అరామ్‌కో

మిగతా 12లో..

కులగణనతో దేశానికే ఆదర్శంగా నిలిచాం

- ఏడాదిలోనే రాష్ట్రంలో కులగణన పూర్తి చేసిచూపాం
- బీసీ కులగణనలో తప్పులుంటే విధిగా సరిచేస్తాం..
- ముదిరాజుల అంశాన్ని మంత్రివర్గంలో చర్చిస్తాం
- ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాదే
- సామాజిక, రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- పండగ సాయన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం

హైదారాబాద్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): తెలంగాణలో బీసీ సామాజికవర్గాలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కులగణనలో తమ కుటుంబాల వివరాలు నమోదు కాలేదని.. జనాభా లెక్కల్లో తేడాలు ఉన్నాయని ఎవరైనా భావిస్తే వాటిని సరిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. అవసరమైతే బీసీ కులగణన గణాంకాలను సవరించి.. జాబితాలోకి రాని వారి వివరాలను చేర్చుతామని స్పష్టం చేశారు. అదే సమయంలో ముదిరాజ్‌లను ప్రస్తుతం ఉన్న బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించడం కీలకంగా మారింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టడం ద్వారా తమ ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసిందని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి ప్రయత్నాలు జరగలేదని.. ఏడాది వ్యవధిలోనే కులగణన పూర్తి చేసి బీసీ వర్గాల జనాభా వివరాలను నమోదు చేశామని చెప్పారు. కులగణనలో తమ కుటుంబాల వివరాలు నమోదు కాలేదని భావించే వారు సంబంధిత సమాచారాన్ని ప్రభుత్వానికి అందించాలని సీఎం సూచించారు. ఏ కులానికి చెందిన వారైనా

మిగతా 2లో..

మెట్రో ప్రయాణికులకు భారీ ఊరట

కొత్తగా 60 కోచ్‌ల కొనుగోలుకు ఏర్పాట్లు

రద్దీని తగ్గించడానికి కీలక అడుగు

హైదారాబాద్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగరంలోని మెట్రో ప్రయాణీకులకు ఊరట లభించనుంది. రోజురోజుకూ పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ మెట్రో రైల్ కొత్త కోచ్‌లను ప్రవేశపెట్టే దిశగా కీలక అడుగు వేసింది. అదనంగా 60 స్టాండర్డ్ గేజ్ కోచ్‌లను కొనుగోలు చేయాలని మెట్రో అధికారులు నిర్ణయించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఈ కోచ్‌లను డిజైన్ చేయడం, సరఫరా, టెస్టింగ్, కమిషనింగ్, 15 సంవత్సరాలపాటు నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు, అంతర్జాతీయ బిడ్లను ఆహ్వానిస్తూ అధికారికంగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పనులకు అంచనా వ్యయంగా

మిగతా 2లో..

ప్రకృతి విపత్తులను తప్పించలేం

- ప్రకృతితో మమేకమై అందరూ జీవించాలి
- 'అలయ్ బలయ్'లో వెంకయ్యనాయుడు
- అట్టహాసంగా 'అలయ్ బలయ్' వేడుకలు
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో వేడుకలు
- రాజకీయాలకు అతీతంగా హాజరైన నేతలు

హైదారాబాద్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్

మిగతా 2లో..

టిబెట్‌ను వణికించిన భూకంపాలు

నిమిషాల వ్యవదిలోనే 2 భారీ భూకంపాలు..

భయంతో వణికిపోయిన స్థానిక ప్రజలు

టిబెట్‌లో 7.0 తీవ్రతతో భారీ భూకంపం

పాండిన్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): రెండు నెలల క్రితం నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతాన్ని అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదలు ఘటన మరువక ముందే తాజాగా గురువారం టిబెట్‌ను రెండు భూకంపాలు వణికించాయి. జాతీయ భూకంప శాస్త్ర కేంద్రం ప్రకారం గంట వ్యవధిలోనే ఈ రెండు భూకంపాలు సంభించాయి. రాత్రి 8.03 గంటలకు , అరుణాచల్ ప్రదేశ్‌లోని

మిగతా 12లో..

డిండికి నీటి తరలింపు ఆపండి

ప్రస్తుత విధానంతో పాలమూరుకు నష్టం

ప్రత్యామ్నాయ మార్గంలో డిండికి నీరు ఇవ్వండి

మంత్రి ఉత్తమ్ కు పాలమూరు నేతల విజ్ఞప్తి

గంటన్నర పాటు మంత్రి ఉత్తమ్‌తో చర్చలు

హైదారాబాద్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): డిండి ప్రాజెక్టుకు పాలమూరు ప్రాంతం నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమై వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ బృందంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ నేత జానా రెడ్డితో పాటు పలువురు స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు. సుమారు గంటన్నర పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో, డిండి ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలను నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాము డిండి ప్రాజెక్టుకు నీటి సరఫరా చేయడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే ప్రస్తుతం అందుబాటులో

మిగతా 12లో..

కరువు మండలాల ప్రకటన ఎక్కడ?

- 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది
- ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం
- 10 నెలల క్రితమే ఎల్‌నినోపై హెచ్చరికలు
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోని ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది
- తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు
- మీడియా సమావేశంలో హరీశ్ రావు విమర్శ

హైదారాబాద్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించినట్లు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా

మిగతా 2లో..

మిగతా 2లో..

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ సన్నద్ధం

నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జీల నియామకం

హైదారాబాద్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): తెలంగాణలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఇన్‌చార్జీలను నియమించింది. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇన్‌చార్జీల పేర్లను ప్రకటించారు.

మిగతా 12లో..

సంపాదకీయం

ఆందోళనలకు బాధ్యులెవరు?

ఫ్రాన్స్‌లో విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ఈ ఆందోళనల వెనుక కేవలం విద్యార్థుల సమస్యలే కాకుండా, అంతర్జాతీయ సంస్థల నెట్‌వర్క్ ఉందంటూ ఫాక్స్ న్యూస్ డిజిటల్ ఒక పరిశోధనాత్మక నివేదికలో ఆరోపించింది. పాఠశాలల్లో సదుపాయాల కొరత, విద్యా రంగం పరిస్థితులు, పెరుగుతున్న నిత్యావసర ధరలకు వ్యతిరేకంగా మొదలైన ఆందోళనలకు కొన్ని కమ్యూనిస్ట్, సోషలిస్ట్, తీవ్ర వామపక్ష సంస్థలు మద్దతు ఇస్తూ విస్తృత రాజకీయ లక్ష్యాల కోసం ఉపయోగించుకుంటున్నాయని ఆ రిపోర్ట్ పేర్కొంది. అక్టోబర్ 9న ప్రచురించిన ఈ నివేదికలో ఫ్రాన్స్ నిరసన ఉద్యమంతో సంబంధం ఉన్నట్లు భావించిన 50 సంస్థల్ని గుర్తించినట్లు ఫాక్స్ న్యూస్ తెలిపింది. వీటిలో 15 మాత్రమే నేరుగా విద్యార్థులు లేదా యువతకు సంబంధించిన సంస్థలు అని, మిగతా 35 కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, కమ్యూనిస్ట్, సోషలిస్ట్ సంస్థలు, పౌర హక్కుల సంఘాలు, ఇతర కార్యకర్తల బృందాలు అని వివరించింది. ఈ నెట్‌వర్క్ ఫ్రాన్స్‌కే పరిమితం కాకుండా అమెరికా, బ్రిటన్, గ్రీస్, బ్రెజిల్, భారత్ వంటి దేశాలతోనూ సంబంధాలు కలిగి ఉందని నివేదిక ఆరోపించింది. ఈ నివేదికలో ఇండియన్ అలయన్స్ పారిస్ అనే సంస్థ పేరును కూడా ఫాక్స్ న్యూస్ డిజిటల్ రిపోర్ట్ ప్రస్తావించింది. ఫ్రాన్స్‌లో ఉన్న ఈ సంస్థలో విద్యార్థులు, పరిశోధకులు, నిపుణులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ సంస్థ సామాజిక మాధ్యమాల్లో ఫ్రాన్స్ నిరసనలకు మద్దతు తెలిపిందని, భారత్‌లోని విద్యార్థుల ఆందోళనలతో వాటిని పోల్చినట్లు ఫాక్స్ న్యూస్ వెల్లడించింది. అక్టోబర్ 6న ఈ సంస్థ ఎక్స్ వేదికగా భారత లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనకు సంబంధించిన వీడియోను కూడా పంచుకోవడం గమనార్హం. అక్టోబర్ 7న ముస్లిం ఓటర్లను ఓటు వేయకుండా అడ్డుకుంటున్నారని, ప్రతిపక్ష నేతలు, కార్యకర్తల్ని అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించే ఒక న్యూస్ క్లిప్‌ను కూడా పోస్ట్ చేసింది. ఇంకా అమెరికాలోని న్యూయార్క్‌కు చెందిన బ్రేక్‌త్రూ న్యూస్ అనే మీడియా సంస్థ కూడా ఫ్రాన్స్ నిరసనలకు అంతర్జాతీయంగా ప్రచారం కల్పించిన ప్లాట్‌ఫామ్‌ల్లో ఒకటి అని నివేదిక పేర్కొంది. ఈ నిరసనలను పెరుగుతున్న జీవన వ్యయాలకు వ్యతిరేకంగా జరిగిన ఒక హిస్టారిక్ స్ట్రైక్‌గా ఆ మీడియా సంస్థ అభివర్ణించినట్లు తెలిపింది. మరోవైపు రాజధాని ప్యారిస్ సహా పలు నగరాల్లో ఆందోళనకారులు విధ్వంసకాండ, లూటీలకు దిగడంతో పరిస్థితి చేయిదాటిపోతున్నది. ప్రభుత్వ సంపద, వాణిజ్య సముదాయాలు లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నాయి. అమూల్యమైన వారసత్వ సంపదగా భావించే పలు అద్భుతమైన భవనాలకు నిరసనకారులు నిప్పు పెట్టడంతో వాటిల్లోంచి మంటలు ఎగుసిపడుతున్న దృశ్యాలు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. విద్యావ్యవస్థలో పరిస్థితులు మెరుగుర్చాలంటూ ఉన్నత పాఠశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు వీధుల్లోకి రావడంతో ఈ ఆందోళనలు మొదలైన సంగతి తెలిసిందే. బోధనా సిబ్బంది కొరత, సౌకర్యాల లేమికి నిరసనగా ఇది తలెత్తింది. తదనంతరం దిగజారిన జీవనప్రమాణాలు, పెరుగుతున్న ఇంధన ధరల పెరుగుదల, సామాన్యులకు అందుబాటులో లేకుండాపోయిన గృహవసతి వంటి సమస్యలపై నిరసన తెలియజేస్తూ కార్మిక సంఘాలు, రైతులు, సామాన్య ప్రజలు వచ్చి చేరడంతో ఆందోళన స్వరూపం పూర్తిగా మారిపోయింది. స్థూలంగా చెప్పాలంటే ఆదాయాలు పడిపోవడం, జీవనవ్యయం పెరగడం ఫ్రెంచ్ ప్రజలను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నది. ప్రజలకు, వాణిజ్య రంగానికి తక్షణ ఆర్థిక ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినప్పటికీ ఆందోళనకారులు పట్టు వీడేందుకు ససేమిరా అంటున్నారు. ఒక అంచనా ప్రకారం గత వారాంతంలో ఐదున్నర లక్షల మంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. పోలీసులు, ఆందోళనకారుల మధ్య జరుగుతున్న తీవ్ర ఘర్షణలతో అంతర్యుద్ధం లాంటి పరిస్థితి నెలకొన్నది. పెద్దసంఖ్యలో పోలీసులు అల్లర్లలో గాయపడ్డారు. అనేక నగరాల్లో కర్ఫ్యూ అమలవుతున్నది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2,500 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేశారు. ఆందోళనల నెపమంతా వలసదారులపైకి నెట్టే ప్రయత్నాలు సామాజిక మాధ్యమాల్లో ముమ్మరంగా జరుగుతున్నాయి. పైగా బూటకపు వీడియోలతో రకరకాల కథనాలు జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫ్రాన్స్‌లో జరుగుతున్న విధ్వంసానికి వలసదారులే కారణమని, వారి రాకకు అడ్డుకట్ట వేయాలని తనదైన ధోరణిలో పోస్ట్ పెట్టారు. కొందరు యూరప్ రాజకీయ నాయకులు సైతం ఇదే తరహాలో వలసదారులపై విమర్శలు ఎక్కుపెడుతూ ఈ చర్చకు ఆజ్యం పోస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్టు మతపరమైన కోణంలోనూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఫ్రాన్స్ నాయకత్వం వామపక్షాలపై దాడి చేస్తున్నది. ఈ తరహా ప్రచారం అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించడమే అవుతుంది. ఈ విమర్శల్లో ఎక్కడా కూడా సామాన్యుల సమస్యలు ప్రస్తావనకు రాకపోవడం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ప్రస్తుత అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ పదవీకాలం ముగిసిపోనున్న తరుణంలో, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో హింసాత్మక నిరసనలు పెల్లుబుకడం గమనార్హం. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి నినాదాన్ని ప్రపంచానికి అందించిన ఫ్రాన్స్‌కు నిరసన హక్కు గురించి తెలియజెప్పాల్సిన అవసరం లేదు. నిజానికి ఫ్రాన్స్‌లో భారీస్థాయిలో ప్రజాందోళనలు జరగడం కొత్తేమీ కాదు. 19వ శతాబ్దిలో జరిగిన రైతుల తిరుగుబాట్లు, ప్యారిస్ విప్లవం వంటివి ప్రపంచ చరిత్రలో కీలక ఘటనలుగా నిలిచాయి. 20వ శతాబ్దిలో కార్మిక సంఘాల ఆందోళనలు, అవి సాధించిన విజయాలు హక్కులకు బలమైన పునాదులు వేశాయి. వాటన్నిటి గురించి ఇప్పటికీ గొప్పగా చెప్పుకోవడం ఆనవాయితీ. విద్యార్థులు, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ వేరే దారిలేక వీధుల్లోకి వచ్చారు. నెల రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నా తగిన విధంగా స్పందించని దేశ నాయకత్వమే ప్రస్తుత పరిస్థితికి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.. హింసాకాండ, లూటీలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందే. దాంతోపాటే ప్రజల స్థితిగతులు మెరుగుపర్చడం మీద దృష్టి నిలపాల్సిన అవసరం ఉన్నదని ఫ్రాన్స్ పాలకులు గుర్తిస్తే మంచిది. కాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ హింసను ఖండించారు. న్యాయమైన డిమాండ్లతో నిరసనలు చేసే వారికి, విధ్వంసానికి పాల్పడుతూ లూటీలు చేస్తున్న వారికి మధ్య తేడా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. హింసను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఫ్రాన్స్ పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ వలసలు, సరైన విధానాలు పాటించకపోవడం వల్ల, తీవ్ర వామపక్ష భావజాలం పాశ్చాత్య దేశాల్ని నాశనం చేస్తున్నాయని విమర్శించారు. నియంత్రణ లేని వలసల వల్లే ఒకప్పటి గొప్ప దేశం పరిస్థితి ఇప్పుడు ఇలా తయారైందంటూ ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మౌలిక సదుపాయాల లేమి, పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలతో తీవ్ర అశాంతితో రగిలిపోతోన్న ఫ్రాన్స్ ను చక్కదిద్దే ప్రయత్నాలు చేయాలని నిపుణులు భావిస్తున్నారు.

కరువు మండలాల ప్రకటన ఎక్కడ?

మొదటిపేజీ తరువాయి..

చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2-3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10-12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం జిల్లా కలెక్టర్లకు నిధులు విడుదల చేస్తున్నారు.. కానీ ఇంతవరకు మన తెలంగాణ ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు.. తక్షణ ఆర్థిక సాయం ప్రకటించలేదు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో ఫెయిల్ అయిపోయారన్నారు.

కులగణనతో దేశానికే ఆదర్శంగా నిలిచాం

మొదటిపేజీ తరువాయి..

తమ జనాభా లెక్కలు తక్కువగా నమోదు అయ్యాయని భావిస్తే వివరాలతో ముందుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. వాటిని పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ అంశాన్ని తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చించి.. లెక్కలను మరింత పక్కాగా చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బలహీనవర్గాలకు సామాజిక న్యాయం అందించాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని రేవంత్ రెడ్డి చెప్పారు. అవకాశం ఉంటే తన చుట్టూ బలహీనవర్గాల ప్రజలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని వ్యాఖ్యానించారు. ముదిరాజ్ సామాజికవర్గాన్ని ప్రస్తుతం ఉన్న బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పై ముఖ్యమంత్రి స్పందించారు. ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. బీసీ-ఏలో చేర్చేందుకు ఉన్న చట్టపరమైన అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో గంగపుత్రుల వర్గంలో ఉన్న అభ్యంతరాలు, అపోహలను కూడా తెలుసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముదిరాజ్‌లకు న్యాయం జరిగేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యత అప్పగించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ అంశంపై కేబినెట్‌లో చర్చించడంతో పాటు.. అవసరమైన తదుపరి చర్యలను పరిశీలిస్తామని వెల్లడించారు. అయితే ముదిరాజ్‌లను బీసీ-ఏలోకి మార్చే అంశంపై తుది నిర్ణయం తీసుకున్నట్లు సీఎం ప్రకటించలేదు. దీనికి సంబంధించిన న్యాయపరమైన, పరిపాలనాపరమైన అంశాల పరిశీలన కీలకం కానుంది.

ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి తమ ప్రభుత్వం ఇప్పటికే రాజకీయ, ఇతర అవకాశాలు కల్పించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. మరికొందరు నాయకులకు కూడా త్వరలో తగిన అవకాశాలు వస్తాయని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మంత్రి వాకిటి శ్రీహరికి రాజకీయంగా అవకాశం కల్పించానని గుర్తుచేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ముదిరాజ్‌ల జనాభా ఎక్కువగా ఉందని.. గతంలో వారు తనకు అందించిన సహకారాన్ని మరచిపోనని పేర్కొన్నారు. తన పనితీరుపై మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి.. పరోక్షంగా గత ప్రభుత్వ నాయకత్వంపై విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని.. తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే తమ ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, రైతులకు ఆర్థిక సాయం వంటి పథకాలను ప్రస్తావించారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన ప్రజా ఉపయోగ కార్యక్రమాలను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. బలహీనవర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం, వారి అభివృద్ధికి తోడ్పడటం తమ ప్రభుత్వ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. పండుగ సాయన్న పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. భూస్వాములు, జమీందార్ల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి పేదలకు అండగా నిలిచిన వ్యక్తిగా ఆయనను కొనియాడారు. దొరలు ఆక్రమించిన భూములను పేదలకు అందించేందుకు సాయన్న పోరాటం చేశారని పేర్కొన్నారు. శతాబ్దం గడిచినా ప్రజలు ఆయనను గుర్తుంచుకోవడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. ట్యాంక్‌బండ్ పరిసరాల్లో దొడ్డి కొమురయ్యతో పాటు పండుగ సాయన్న విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ చరిత్రలో ప్రజల కోసం పోరాడిన మహనీయుల సేవలను గుర్తించి, భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం అవసరమని పేర్కొన్నారు.

ప్రపంచానికి ఆశాకిరణం ప్రధాని మోదీ..

మొదటిపేజీ తరువాయి..

ఫలప్రదంగా సాగాయని టస్క్ తెలిపారు. 2024 ఆగస్టులో మోదీ వార్సా పర్యటన సందర్భంగా ఈ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయని గుర్తుచేశారు. భారత్, పోలాండ్ ప్రయోజనాలు పరస్పరం అనుకూలంగా ఉన్నాయని, తమ మధ్య విభేదాలకు కారణమయ్యే చారిత్రక వివాదాలు లేవని స్పష్టం చేశారు. పరస్పర విశ్వాసం, ఉమ్మడి విలువలు, అహింస వంటి సూత్రాల ఆధారంగా స్నేహాన్ని మరింత బలపరుచుకుంటున్నామని చెప్పారు. పోలాండ్‌లోని సాలిడారిటీ ఉద్యమ సంప్రదాయంపై భారతదేశ అహింసా మార్గం ప్రభావం ఉందని కూడా ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, రాజకీయ అస్థిరత నెలకొన్న సమయంలో మోదీ అంతర్జాతీయ పాత్ర ఆశను కలిగిస్తోందని ప్రశంసించారు. భారత్- పోలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఆర్థిక సంబంధాలకు అత్యంత ప్రాధాన్యం ఉందని టస్క్ వివరించారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాలకు చెందిన కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తన వెంట పోలిష్ కంపెనీలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో వచ్చారని, ఇరు దేశాల సంబంధాల చరిత్రలో ఇదొక కీలకమైన వ్యాపార పర్యటన అని పేర్కొన్నారు. బొగ్గు గ్యాసిఫికేషన్, నౌకానిర్మాణం వంటి రంగాలతో పాటు అంతరిక్ష పరిశ్రమ, డిజిటలైజేషన్, ఉపగ్రహ సాంకేతికత, ఆధునిక రక్షణ వ్యవస్థల్లో ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు వివరించారు. రక్షణ రంగంలో సాంకేతిక సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని టస్క్ అన్నారు. ముఖ్యంగా డ్రోన్లు, ఉపగ్రహాల అభివృద్ధి, వినియోగంలో ఇరు దేశాలు కలిసి పనిచేయవచ్చని తెలిపారు. ఇటీవలి పరిణామాల్లో తమ దేశ డ్రోన్లు ఉపయోగకరంగా నిలిచాయని పేర్కొంటూ, రాజకీయ ఉద్రిక్తతలు, సంక్షోభ సమయాల్లో ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు.భారత్, పోలాండ్ మధ్య రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాల్లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. సంస్కృతి, విద్య, క్రీడలు, పర్యాటక రంగాల్లోనూ పరస్పర సహకారాన్ని విస్తరించేందుకు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధ పాలనపై తమకు విశ్వాసం ఉందని మోదీ పేర్కొన్నారు. ప్రపంచ పాలన సంస్థలను మరింత సమర్థంగా మార్చేందుకు సంస్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా పరిణామాలను ప్రస్తావిస్తూ, శాంతి కోసం జరిగే ప్రతి అర్థవంతమైన ప్రయత్నానికి భారత్ మద్దతు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. భారత్, పోలాండ్ సంబంధాలకు మానవత్వం, కరుణతో కూడిన చరిత్ర పునాదిగా ఉందని మోదీ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జామ్‌నగర్, కొల్హాపూర్ సంస్థానాల రాజకుటుంబాలు వేలాది మంది పోలిష్ పిల్లలు, కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. 2022లో ఉక్రెయిన్ నుంచి భారత విద్యార్థులను సురక్షితంగా తరలించడంలో పోలాండ్ అందించిన సహకారాన్ని కూడా ప్రశంసించారు. అక్టోబర్ 21 నుంచి 23 వరకు భారత్‌లో అధికారిక పర్యటన కోసం టస్క్ అక్టోబర్ 21న న్యూఢిల్లీకి చేరుకున్నారు. అక్టోబర్ 22న రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీ స్మారకానికి పుష్పాంజలి ఘటించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆయనతో భేటీ అయి, వివిధ రంగాల్లో సహకారంపై చర్చించారు. భారత ప్రతినిధి బృందంలో జైశంకర్‌తో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఉన్నారు. పోలాండ్ తరపున ఆర్థిక, ఆర్థిక వ్యవహారాల మంత్రి ఆండ్రేజ్ డొమాన్స్కి, వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. అక్టోబర్ 22న న్యూఢిల్లీలో భారత్-పోలాండ్ వ్యాపార సదస్సు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 23న టస్క్ బెంగళూరులో పర్యటించి, సమాచార సాంకేతిక, అంతరిక్ష రంగాల వ్యాపార ప్రముఖులతో సమావేశం కానున్నారు. 2010 తర్వాత భారత్‌లో పర్యటిస్తున్న తొలి పోలాండ్ ప్రధాని టస్క్ కావడం విశేషం. 2024 ఆగస్టులో మోదీ పోలాండ్ పర్యటన సందర్భంగా ఇరు దేశాల సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి చేరాయి.

ప్రకృతి విపత్తులను తప్పించలేం

మొదటిపేజీ తరువాయి..

గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు. పంజాబ్ ప్రజల తరపున, తన తరుపున దత్తాత్రేయకు అభినందనలు తెలుపుతున్నట్లు పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా తెలిపారు. 2005 నుంచి అలయ్ బలయ్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. కుల, మత ప్రాంతాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిర్వహించడం మామూలు విషయం కాదన్నారు. 'నషా ముక్తి భారత్' అనేది మన ముందున్న లక్ష్యమన్నారు. పంజాబ్‌లో అది తన బాధ్యత అని చెప్పారు. తెలంగాణలో బతుకమ్మ, బోనాలు ఎంతో విశిష్టమైన పండగలని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించుకుంటూ జరుపుకునే పండగలని కొనియాడారు. విజయదశమి మరుసటి రోజు అలయ్ బలయ్ నిర్వహించి వివిధ మనస్తత్వాలు ఉన్న మనుషులను ఏకతాటిపైకి మామూలు విషయం కాదన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా అలయ్ బలయ్ జరుపుకుంటున్నామని మాజీమంత్రి జానారెడ్డి తెలిపారు. అలయ్ బలయ్ నిర్వహిస్తున్న బండారు దత్తాత్రేయకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ వేదిక కాదు.. సిద్ధాంతాల వేదిక కాదు.. మానవత్వాన్ని పెంచే వేదిక అలయ్ బలయ్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. అందరం కలిసి ఉంటేనే దేశం ముందుకు వెళ్తుందన్నారు. చెడు పైన మంచి సాధించడం అనే ఉద్దేశ్యంతో దత్తాత్రేయ అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారన్నారు. 'నషా ముక్త భారత్ - వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత - అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

మెట్రో ప్రయాణికులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి..

సుమారు రూ.923.62 కోట్లుగా హైదరాబాద్ మెట్రో పేర్కొంది. ఆసక్తి గల సంస్థలు జనవరి 13, 2027 వరకు తమ బిడ్‌లను సమర్పించవచ్చని హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ప్రకటించింది. సాంకేతిక బిడ్‌లను జనవరి 14న తెరవనున్నారు. ఈ గడువు ముగిసిన తర్వాత సాంకేతిక, ఆర్థిక మూల్యాంకనాల ఆధారంగా కాంట్రాక్టర్‌ను ఎంపిక చేయనున్నారు. ఒప్పందం ప్రకారం కొత్త కోచ్‌లను డిజైన్ చేయడం, తయారు చేయడం, సరఫరా చేయడం, తదితర మొత్తం ప్రక్రియకు 125 వారాల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోలో 57 రైళ్లు నడుస్తున్నాయి. ఒక్కో రైల్లో 3 కోచ్‌లు ఉండగా, వీటి ద్వారా నిత్యం సుమారు 4.5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. కొత్తగా రానున్న 60 కోచ్‌లతో ఒక్కోటి 6 కోచ్‌లు గల 10 రైళ్లను నడుపొచ్చు. ఈ కొత్త కోచ్‌లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచడం లేదా కీలక మార్గాల్లో రైళ్ల సామర్థ్యాన్ని విస్తరించడానికి సాధ్యమవుతుంది. దీంతో ప్లాట్‌ఫారాలు, రైళ్లలో రద్దీ తగ్గి, మరింత సౌకర్యవంతంగా ప్రయాణం చేసేందుకు వెసులుబాటు కలగనుంది. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ మెట్రో తన సామర్థ్యానికి మించి నడుస్తోంది. దీంతో ప్రయాణీకులు కొంత అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లోని పీక్ అవర్స్‌లో ఐటీ కారిడార్ మార్గాల్లో తీవ్ర రద్దీ నెలకొంటోంది. ప్రస్తుతం ఉన్న రైళ్లలో కేవలం 3 కోచ్‌లు మాత్రమే ఉండటంతో పెరుగుతున్న రద్దీని తట్టుకోవడం కష్టంగా మారింది. ప్రాజెక్ట్ ఫేజ్-1కి సంబంధించి యాజమాన్య బదిలీ, ఫేజ్-2 ఆమోద ప్రక్రియలతో సంబంధం లేకుండా హైదరాబాద్ మెట్రో ఈ కార్యాచరణ వేగవంతం చేయడం కీలక పరిణామం.

చారిత్రక ప్రదేశాల అభివృద్ధికి చర్యలు

వరంగల్ కోట అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్.. 382 కోట్లు మంజూరుచేసిన ప్రభుత్వం

హైదారాబాద్, అక్టోబర్ 22(ప్రజాజ్యోతి): కాకతీయ వైభవానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ కోట అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఖిల్లా వరంగల్‌తో పాటు హనుమకొండ నగరంలోని కీలక ప్రాంతాల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. 382 కోట్ల కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో ఖిల్లా వరంగల్ పునరుద్ధరణ, సెంట్రల్ ప్లాజా నిర్మాణం, బస్ టెర్మినల్, వేయి స్తంభాల ఆలయం పరిసరాల అభివృద్ధి, మ్యూజికల్ గార్డెన్ వంటి కీలక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ఈ పనులన్నింటినీ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పర్యవేక్షణలో నిర్వహించనుండగా, ప్రాజెక్టుల అమలుకు ప్రపంచ బ్యాంకు నిధులను వినియోగించనున్నారు. వరంగల్ ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పర్యాటక రంగంలో వరంగల్ నగరానికి మరింత గుర్తింపు లభించడంతో పాటు, నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అధికారులు భావిస్తున్నారు.

నేడు దక్షిణాది రాష్ట్రాల పోలీసు సమన్వయ కమిటీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ పోలీసు సమన్వయ సమావేశం నేడు హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ)లో నిర్వహిస్తున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్‌లకు చెందిన డిజిపిలు, ఐజీలు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో, సీబీఐ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, ఎన్‌ఐఏ, సిఐఎస్‌ఎఫ్, బిఎస్‌ఎఫ్, సిఆర్పిఎఫ్ సంస్థల అధికారులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలీసు శాఖలు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలు, పరస్పర సహకారం, సమన్వయంతో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. ప్రధాన అంశాలపై చర్చ ఉగ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాల అనంతర పరిస్థితులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అంతర్రాష్ట్ర సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, ఆర్థిక నేరాలు, యువత నిరసనలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలు సమావేశం ఎజెండాలో ఉన్నాయి. అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠాల కదలికలు, నేరగాళ్ల సమాచార మార్పిడి, నేరాల దర్యాప్తులో ఎదురవుతున్న సమస్యలు, ఆయా రాష్ట్రాల పోలీసు విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరిచే మార్గాలపై సమీక్షించనున్నారు. దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరు, సముద్ర తీర ప్రాంతాల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, పోలీసింగ్‌లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వంటి అంశాలపైనా విస్తృతంగా చర్చించనున్నారు. దక్షిణాది రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేస్తే సరిహద్దులు దాటి విస్తరిస్తున్న నేరాలను సమర్థంగా అరికట్టవచ్చన్న లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు.

బరాటాంగ్ బురద అగ్నిపర్వతానికి యునెస్కో గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

తాత్కాలిక జాబితాలో భారత్‌కు చెందిన మరో మూడు ప్రాంతాలకు చోటు కల్పించింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని బరాటాంగ్ బురద అగ్నిపర్వతం, నార్కొండమ్-బారెన్ దీవులు, ఛత్తీస్‌గఢ్‌లోని చారిత్రక ప్రాంతం సిర్పూర్ ఈ జాబితాలో చేరాయి. ఈ ప్రాంతాలకు భవిష్యత్తులో పూర్తిస్థాయి యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించే అవకాశాలను పరిశీలించేందుకు తాజా నిర్ణయం కీలకంగా మారింది. సాధారణంగా ఒక ప్రాంతానికి ప్రపంచ వారసత్వ గుర్తింపు కల్పించే ప్రక్రియలో తాత్కాలిక జాబితా తొలి దశగా ఉంటుంది. ఈ జాబితాలో చోటు దక్కినంత మాత్రాన పూర్తిస్థాయి హోదా లభించినట్లు కాదు. సంబంధిత ప్రమాణాల ఆధారంగా తదుపరి పరిశీలన జరగాల్సి ఉంటుంది. అండమాన్ దీవుల సమూహంలోని బరాటాంగ్ ప్రాంతంలో ఉన్న బురద అగ్నిపర్వతం అరుదైన భౌగోళిక నిర్మాణం. సాధారణ అగ్నిపర్వతాల నుంచి వేడి లావా వెలువడితే, ఇక్కడ భూమి లోపలి నుంచి బురద, నీరు, వాయువులు ఉపరితలానికి చేరుతాయి. భూగర్భంలో ఏర్పడే ఒత్తిడి

కారణంగా ఈ ప్రక్రియ జరుగుతుంది. ఈ ప్రత్యేక నిర్మాణం పర్యాటకులను మాత్రమే కాకుండా భూగర్భ శాస్త్రవేత్తలను కూడా ఆకర్షిస్తోంది. భూమి అంతర్భాగంలో జరిగే ప్రక్రియలను అర్థం చేసుకోవడానికి ఇటువంటి ప్రాంతాలు ఉపయోగపడతాయి. అందువల్ల బరాటాంగ్ బురద అగ్నిపర్వతానికి శాస్త్రీయంగా కూడా ప్రాధాన్యత ఉంది. అండమాన్-నికోబార్ దీవులు భూఫలకాల కదలికలు, అగ్నిపర్వతాల ఏర్పాటును అధ్యయనం చేయడానికి ముఖ్యమైన ప్రాంతాలు. భారతీయ భూఫలకం మరో భూఫలకం కిందకు చొచ్చుకుపోయే సబ్‌డక్షన్ ప్రక్రియ ఈ ప్రాంత భౌగోళిక నిర్మాణంలో కీలక పాత్ర పోషించింది. నార్కొండమ్, బారెన్ దీవులు అగ్నిపర్వత కార్యకలాపాలతో ముడిపడి ఉన్న ప్రత్యేక భౌగోళిక ప్రాంతాలు. భూమి లోపలి కదలికలు, అగ్నిపర్వతాల పరిణామం, సముద్ర ప్రాంతాల్లో భూభాగాల నిర్మాణం వంటి అంశాలపై పరిశోధనలకు ఇవి ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని మహాసముంద్ జిల్లాలో ఉన్న సిర్పూర్ ప్రాచీన చరిత్రకు ప్రసిద్ధి చెందింది. మహానది తూర్పు ఒడ్డున ఉన్న ఈ ప్రాంతం రాజవంశాల పాలనలో దక్షిణ కోసల రాజ్యానికి ముఖ్యమైన కేంద్రంగా అభివృద్ధి చెందింది. శర్వపురీయులు, పాండువంశీయుల కాలంలో ఇక్కడి సంస్కృతి, నిర్మాణ కళలు విశేషంగా వృద్ధి చెందాయి. సిర్పూర్‌లో హిందూ, బౌద్ధ సంప్రదాయాలకు సంబంధించిన పురాతన కట్టడాలు, ఆలయాలు, ఇతర పురావస్తు అవశేషాలు కనిపిస్తాయి. ఇవి అప్పటి ప్రజల జీవన విధానం, మతపరమైన ఆచారాలు, వాస్తుశిల్ప నైపుణ్యాల గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి. ఈ ప్రాంతంలోని సహజ భౌగోళిక నిర్మాణాలు కూడా పరిశోధకుల ఆసక్తిని ఆకర్షిస్తున్నాయి. కొత్తగా మూడు ప్రాంతాలు తాత్కాలిక జాబితాలో చేరడంతో భారతదేశంలోని సహజ, చారిత్రక వారసత్వ ప్రదేశాల ప్రాధాన్యత మరోసారి వెలుగులోకి వచ్చింది. ఒకవైపు అండమాన్ దీవుల్లోని అరుదైన భౌగోళిక అద్భుతాలు, మరోవైపు సిర్పూర్ వంటి ప్రాచీన సాంస్కృతిక కేంద్రాలు ఈ జాబితాలో చోటు దక్కించుకోవడం విశేషం.అయితే తాత్కాలిక జాబితాలో స్థానం సంపాదించడం పూర్తిస్థాయి ప్రపంచ వారసత్వ గుర్తింపుతో సమానం కాదు. భవిష్యత్తులో యునెస్కో నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పరిశీలన పూర్తయిన తర్వాతే వాటికి తుది హోదాపై నిర్ణయం తీసుకుంటారు. ఈ ప్రక్రియ ద్వారా భారతదేశంలోని అరుదైన సహజ, చారిత్రక సంపదను అంతర్జాతీయ స్థాయిలో మరింతగా పరిచయం చేసే అవకాశం ఉంది.

బుగ్గారంలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : మండలంలోని బుగ్గారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు గ్రంథాలయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఇక్కడి సదుపాయాలను వినియోగించుకుని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు, ఉద్యోగ సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్రమశిక్షణతో కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. యువతలో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు విద్యాభివృద్ధికి గ్రంథాలయాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచులు కృష్ణ, ఉపసర్పంచ్ జల్పత్, రవీందర్ రెడ్డి, వెంకట్రాం, శ్రీకాంత్, నవీన్, అమృత్, గంగాధర్, నాయకులు రాథోడ్ సురేందర్, నకులుడు, సుజీల్, పాండు తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న

– జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి) : పెత్తందారులు, భూస్వాములు, జమీందారీ వ్యవస్థతో పాటు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల అణచివేతను ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలిపారు. తెలంగాణ ప్రజావీరుడుగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి కృషి చేశారని, ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల సంక్షేమానికి తోడ్పడిన ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, సేవాభావం, పేదల పట్ల మానవత్వం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ సిఈఓ గణపతి, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యత.. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

– ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలి

– ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల, 22,అక్టోబర్ (ప్రజాజ్యోతి) : ప్రజా సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యత.. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం అని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు

ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాళ్లవాగు బ్రిడ్జి నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గురువారం పరిశీలించారు. బ్రిడ్జి పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు, వాహనదారులకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ, నిర్మాణ పనుల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఆర్ జి పి ఆర్ ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు తీవ్ర నష్టం..

– పలు గ్రామంలో ఎండిన పంటలను పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్..

– తక్షణమే పంట నష్టాల సర్వే నిర్వహించి రైతులకు పరిహారం అందించాలి.

ఖానాపూర్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి) : ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు ముందస్తు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితేష్ రాథోడ్ అన్నారునిర్మల్ జిల్లా కడెం మండలంలోని చిట్యాల్, బెల్లాల్, మద్దిపడగ, వకీల్ నగర్ తండా గ్రామంలో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించి, నష్టపోయిన రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రితేష్ రాథోడ్ మాట్లాడుతూ.. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని, అన్నదాతల కష్టాలను వెంటనే గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, సాగు కోసం చేసిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పుల భారం పెరిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ముందస్తు హెచ్చరికలను పట్టించుకోకపోవడం వల్లే రైతులు పంట నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని, వ్యవసాయ అధికారులతో తక్షణమే పంట నష్టాల సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొంటూ, అన్నదాతలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైతే రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని రితేష్ రాథోడ్ గారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కాషవేణి శ్రీనివాస్, కిసాన్ జిల్లా అధ్యక్షులు జక్కుల సత్తయ్య, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ మోహన్ నాయక్, మండల మాజీ అధ్యక్షులు ధర్మాజీ కిష్టయ్య, ఎలగడప ఉపసర్పంచ్ రాపర్తి శీను, మండల సీనియర్ నాయకులు గడప దేవరాజ్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, నాయకులు తిరుమలయ్య, శ్రీనివాస్, తలారి రాజేందర్, ధర్మాజీ రమేష్, గంగన్న ఆయా గ్రామాల రైతులు తదితరులుపాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

పాల్గొన్న జిల్లా ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం బహుజన సంక్షేమ పోరాట వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా ఇన్ ఛార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్ పాల్గొన్నారు. ముందుగా అధికారులు, ముదిరాజ్ సంఘ నాయకులతో కలిసి పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బహుజనుల అణిచివేతపై ఆనాటి కాలంలో దొరలు, భూస్వాములు, నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న గొప్ప పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయనను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తొలిసారిగా పండుగ సాయన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత విశేషాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు.

పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లలో, ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని కొనియాడారు. తెలంగాణ రాబిన్ హుడ్‌గా సుపరిచితుడైన సాయన్న ప్రజలను దోచుకుంటున్న దొరలు, దేశముఖ్‌లు, అధికారులు, సంపన్నుల ఆస్తులను తీసుకొని పేదలకు పంచిపెట్టాడని తెలిపారు. నాటి నిరంకుశ నిజాం అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నించాడని వివరించారు. పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ జయంతి వేడుకలలో బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, కార్మిక శాఖ అధికారి రాజలింగం, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ముదిరాజ్ కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్యపోరు చిచ్చు

మంచిర్యాలరూరల్ అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : ప్రజలకు సేవ చేయాల్సిన రాజకీయ పార్టీలు అంత ర్గత ఆధిపత్య పోరుతో ప్రజల్లో చులకన అవడంతో పాటుగా ఈ ప్రభావం చివరకు పార్టీ కార్యకర్తలపై, ప్రజల విశ్వాసం కోల్పోవలసిన పరిస్థితి నెలకొం టుంది. మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య రాజకీయ సంబంధాలు,వర్గాలుగా విడిపోతున్నారనే ప్రచారం, ఇటీవల తాళ్లపేటలో చోటుచేసుకున్న ఘర్షణ నేపథ్యంలో స్థానిక రాజకీయాల్లో పలు ప్రశ్నలఉత్పన్న మవుతున్నాయి. మంచిర్యల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు,చెన్నూర్ ఎంఎల్ఏ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సన్నిహితుడుగా పేరొందుతున్న మంతెన జగన్‌మోహన్ రావు చుట్టూ రాజకీయ చర్చ సాగుతోంది. వీరి మధ్య వాస్తవంగా విభేదాలు ఉన్నాయా?ఉంటే వాటికి కారణాలేమిటి? అన్నది సంబంధిత నాయకులు స్పష్టం చేయాల్సిన అంశం.

తాళ్లపేట ఘటనతో నాయకుల ఫైర్ : ఇటీవల తాళ్లపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం సందర్భంగా ఘర్షణ జరిగి కొందరికి గాయాలైనట్లు ప్రచారంలో ఉంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు,గాయపడిన వారి సంఖ్య, పోలీసుల నమోదు చేసిన కేసుల వివరాలు అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. పార్టీ కార్యక్రమంలో ఘర్షణ చోటుచేసుకుంటే దానికి బాధ్యత ఎవరిది? కార్యకర్తల మధ్య సమన్వయం లోపించిందా?

స్థానిక నాయకత్వం పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంలో విఫలమైందా?ఈ ప్రశ్నలకు సమాధానాలు లభించాలంటే ఘటనపై సమగ్ర వివరాలు వెలుగులోకి రావాలి. ఆధారాలు లేకుండా ఏ నాయకుడినీ ఘటనకు బాధ్యుడిగా పేర్కొనడం సరికాదు.

ప్రేమ్‌సాగర్ రావు వర్గంలో అసంతృప్తి ఉందా? : మంతెన జగన్‌మోహన్ రావు రాజకీయంగా ఏ వర్గానికి దగ్గరగా ఉన్నారనే అంశంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. గతంలో ఒక నాయకుడికి సన్నిహితంగా ఉన్న వ్యక్తి మరో నాయకుడికి దగ్గరవుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చు. వ్యక్తిగత రాజకీయ సంబంధాల్లో మార్పులను మాత్రమే ఆధారంగా చేసుకుని నాయకుల మధ్య శత్రుత్వం ఉందని నిర్ధారించలేం. ఒకే పార్టీలో పనిచేస్తున్న నాయకుల మధ్య సమన్వయం ఎందుకు ప్రశ్నార్థకమవుతోంది? స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఈ పరిస్థితిపై స్పందిస్తుందా? కార్యకర్తలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇస్తుందా? ఈ ప్రశ్నలకు పార్టీ నాయకత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

మంచిర్యాలపై మంత్రి వర్గం పట్టు సాధించేనా : మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వర్గం మంచిర్యాల నియోజకవర్గంలో రాజకీయంగా బలపడాలని ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ ప్రచారాన్ని నిర్ధారించే ఆధారాలు లేదా సంబంధిత నాయకుల అధికారిక ప్రకటనలు లేకుండా దీనిని వాస్తవంగా పేర్కొనడం సాధ్యం కాదు. మంచిర్యాల నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాల నిర్వహణ, నాయకుల మధ్య సమన్వయం,కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానం స్పష్టమైన వైఖరి తీసుకోవాల్సిన అవసరం ఉందా? అన్నది పరిశీలించాల్సిన ప్రశ్న. రాజకీయంగా ఎవరికి ఎంత ప్రాధాన్యం లభిస్తుందన్న దానికంటే, పార్టీ ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంలో నాయకులు చూపుతున్న చొరవ ముఖ్యం.

పోలీసులకు రాజకీయ విభేదాల భారం : తాళ్లపేట ఘటన అనంతరం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారనే సమాచారం నిజమైతే,దానికి సంబంధించిన అధికారిక వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఏదైనా ఘర్షణ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం పోలీసుల విధి. అయితే, రాజకీయ కార్యక్రమాల సందర్భంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపైనా ఉంటుంది. రాజకీయ విభేదాలు శాంతిభద్రతల సమస్యగా మారితే ప్రజలకు కలిగే ఇబ్బందులకు బాధ్యత ఎవరు తీసుకుంటారు? పార్టీ నాయకత్వం ముందుగానే జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దలేదా? ఈ ప్రశ్నలకు సమాధానాలు అవసరం. అయితే,పోలీసులు ఏ కారణంతో బందోబస్తు ఏర్పాటు చేశారో వారి అధికారిక ప్రకటన ఆధారంగానే నిర్ధారించాలి.

కార్యకర్తలది జెండా మోసే బాధ్యత మాత్రమేనా? : రాజకీయ పార్టీల విజయానికి కార్యకర్తల కృషి కీలకం. ఎన్నికల సమయంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసే కార్యకర్తలు,పార్టీ కార్యక్రమాల నిర్వహణలో పాల్గొనే శ్రేణులు నాయకుల మధ్య విభేదాల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తే అది పార్టీ ఐక్యతకు మంచిది కాదు. నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు ఉండవచ్చు. కానీ అవి బహిరంగ ఘర్షణలకు దారితీయకుండా చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య రాజకీయాల్లో అవసరం. కార్యకర్తలకు రాజకీయ భవిష్యత్తు, బాధ్యతలు, గౌరవం కల్పించడంలో పార్టీ నాయకత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కూడా కీలకమే.

కాంగ్రెస్ అధిష్టానం సైలెంట్ :

మంచిర్యాల కాంగ్రెస్‌లో వర్గ విభేదాలపై జరుగుతున్న ప్రచారానికి ముగింపు పలకాలంటే ఊహాగానాల కంటే వాస్తవాలే ముఖ్యం. తాళ్లపేట ఘటనపై అధికారిక వివరాలు,సంబంధిత నాయకుల వివరణలు,పార్టీ అంతర్గత సమన్వయంపై స్పష్టత అవసరం.

పార్టీలో విభేదాలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించేందుకు అధిష్ఠానం చొరవ చూపుతుందా? స్థానిక నాయకుల మధ్య సమన్వయ సమావేశాలు నిర్వహిస్తుందా? కార్యకర్తల ఆందోళనలకు పరిష్కారం చూపుతుందా? ఈ ప్రశ్నలకు రాబోయే రోజుల్లో లభించే సమాధానాలు మంచిర్యాల కాంగ్రెస్ రాజకీయ పరిణామాలపై స్పష్టతనివ్వవచ్చు..

ధరల మంట.. సామాన్యుడి బతుకు భారం

- పెరుగుతున్న నిత్యావసరాల ధరలు.. కుదేలవుతున్న కుటుంబ బడ్జెట్

- పేద, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం

- ధరల నియంత్రణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి: గోగార్ల తిరుపతి

ఆసిఫాబాద్, అక్టోబర్ 22 ప్రజా జ్యోతి : నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల సామాన్యుల జీవనాన్ని కష్టాలపాలు చేస్తోందని సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతి అన్నారు. బియ్యం, పప్పులు, చక్కెర, వంట నూనెలు, పల్లీలు, కూరగాయల ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. ఇప్పటికే విద్యుత్ బిల్లులు, ఇంటి అద్దెలు, వైద్య, విద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు నిత్యావసరాల ధరల పెరుగుదల మరింత భారంగా మారిందన్నారు. రోజువారీ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంపాదనలో అధిక భాగం ఆహార పదార్థాల కొనుగోలుకే ఖర్చవుతుండటంతో కుటుంబ అవసరాలను తీర్చుకోవడం కష్టంగా మారిందన్నారు. ధరల పెరుగుదల కారణంగా పేద కుటుంబాలు పౌష్టికాహారానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.

ధరలకు కళ్లెం వేయాలి : నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతను అరికట్టి ధరలను నియంత్రించాలని తిరుపతి ప్రభుత్వాలను కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన రేషన్ సరుకులను సకాలంలో అందించడంతోపాటు ఇతర నిత్యావసర వస్తువులను కూడా సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూనే వినియోగదారులకు అందుబాటు ధరలకు ఆహార పదార్థాలు లభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల జీవన ప్రమాణాలను కాపాడటమే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత కావాలని అన్నారు. ఈ సమావేశంలో భారక్ రావ్, దయాకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడాకారిణికి ఒకేర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

ఖానాపూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) : జాతీయస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో అర్హత సాధించిన నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కి చెందిన రాగం విజ్ఞతకి ఆర్థిక సహాయం అందించిన ఒకేర్ ఫౌండేషన్, ఆర్థిక సహకారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు వడ్డేపల్లి కృష్ణంరాజు గురువారం ఆర్థిక సహాయం సభ్యులతో పాటు అందజేశారు. హైదరాబాద్‌లోని హకీంపేటలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2026--27 రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో రాగం విజ్ఞత బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది, జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొనేందుకు, శిక్షణ కొరకు 5 వేలు రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఒక ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ఆడపడుచులకు సంతోషం

– గోదావరి ప్రవాహానికి అడ్డుగా ఉన్న రాళ్ల తొలగింపు

– దిగువ గ్రామాల రైతాంగానికి నీటికి ఊరట

ఖానాపూర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని చుట్టూ పక్కన ఉన్న గ్రామాలలో బతుకమ్మ పండుగ వేళ మహిళలకు, దిగువ ప్రాంతాల రైతులకు మేలు చేకూరేలా మేడంపల్లి సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్ చొరవ తీసుకున్నారు. వేములకుర్తి గ్రామస్థులు గోదావరి నీటి ప్రవాహానికి అడ్డుగా ఏర్పాటు చేసిన రాళ్లను తొలగించేలా కృషి చేశారు. దీంతో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగి,ఖానాపూర్ మండలంలోని దిగువ గ్రామాలకు నీరు చేరేందుకు మార్గం సుగమమైంది. ఈ పరిణామంతో సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఊరట లభించింది. బతుకమ్మ పండుగ నేపథ్యంలో మహిళలు సంతోషంగా వేడుకలు జరుపుకునే సమయంలోనే, రైతుల సాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ స్పందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్థుల సహకారంతో సమస్య పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయమని పేర్కొంటూ సర్పంచ్ రాజేందర్ రైతాంగం అభినందిస్తున్నారు.

జనాభా గణనలో చార్జ్ అధికారులదే కీలక పాత్ర

ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

: అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్

ఆసిఫాబాద్, అక్టోబర్ 22 ప్రజాజ్యోతి : జనాభా గణన ప్రక్రియను సమర్థంగా, ప్రశాంతంగా నిర్వహించడంలో చార్జ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. జనాభా గణనకు సంబంధించిన ప్రతి అంశంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణనలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు చార్జ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. గణన ప్రక్రియ సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రతి పదేళ్లకు ఒకసారి నిర్వహించే జనాభా గణన రెండు విడతల్లో జరుగుతుందని వివరించారు. మొదటి విడతలో నివాస గృహాల గణన, రెండో విడతలో జనాభా గణన చేపడతారని తెలిపారు. శిక్షణలో వివరించే అంశాలను జాగ్రత్తగా నమోదు చేసుకొని, విధుల నిర్వహణలో వాటిని అనుసరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి అజీమోద్దీన్‌కు ఘన సన్మానం

– ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో అభినందన సభ.. కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

– పార్టీ బలోపేతానికి సమష్టి కృషి చేయాలి

ఆసిఫాబాద్, అక్టోబర్ 22 ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ అజీమోద్దీన్‌ను ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మా నించారు. జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అజీ మోద్దీన్‌ను అభినందిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గురునులే మంగాజి, ఉపాధ్యాయ అధ్యక్షుడు పేంటు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, కార్యదర్శి కుట్రంగె మంగాజి, కొలె సదాశివ్, దేవన్న, షేక్ అస్పాక్, అదే మోతిరం, సంభయ్య, జడే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న

- పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, అక్టోబరు 22 (ప్రజాజ్యోతి): అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి ప్రజల మన్ననలు పొందిన పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన పండుగ సాయన్న ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చారని కొనియాడారు. ఆయన జీవిత చరిత్ర, పోరాటాలు, సమాజానికి అందించిన సేవలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ శంఖారావం సభను విజయవంతం చేయండి

-సభకు భారీగా తరలిరావాలని సరిత గోవిందరావు పిలుపు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి): ఈ నెల 25వ తేదీన జడ్చర్లలో నిర్వహించనున్న 'చలో బ్రాహ్మణ శంఖారావం' సభకు మఖ్తల్ నియోజకవర్గంలోని బ్రాహ్మణులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని సరిత గోవిందరావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

బ్రాహ్మణ సామాజిక వర్గానికి సామాజిక, ఆర్థిక, విద్యా మరియు వైద్య రంగాలలో ప్రభుత్వం అందిస్తున్న ఫలాలు లభించేలా అందరిలో అవగాహన పెంపొందించడం కోసం వెనుకబడిన బ్రాహ్మణుల సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమానికి తగిన తోడ్పాటునందించడం బ్రాహ్మణ జాతి సంఘటితానికి, పరస్పర సహకారానికి పునాది వేయడం కోసం నిర్వహిస్తున్న ఇట్టి సభను విజయవంతం చేయాలని సరిత గోవింద రావు అన్నారు. బ్రాహ్మణుల అభ్యున్నతికై నిర్వహిస్తున్న ఇట్టి సభకు బ్రాహ్మణులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి సభలో జరిగే వివిధ అంశాలపై చర్చల్లో పాల్గొనాలని, తమ వంతు సూచనలు అందించి బ్రాహ్మణ ఐక్యతను చాటిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ రావు, సురేంద్రాచారి, హన్మేష్, వాదిరాజ్, గోపాలాచారి తదితరులు పాల్గొన్నారు.

పండుగల ఏర్పాట్లపై అధికారులకు పట్టింపు లేదా?

- నిమజ్జన ఏర్పాట్లలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం!
- నల్లచెరువు వద్ద కనీస సౌకర్యాలు కల్పించలేదని హిందూ వాహిని ఆరోపణ

వనపర్తి, అక్టోబరు 22 (ప్రజాజ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాల అనంతరం అమ్మవారి విగ్రహాల నిమజ్జనం కోసం నల్లచెరువు వద్ద సరైన ఏర్పాట్లు చేయకపోవడంపై హిందూ వాహిని వనపర్తి శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్ ఆరోపించారు. వనపర్తి పట్టణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహాల నిమజ్జనం కోసం నల్లచెరువుకు చేరుకోగా, అక్కడ తగిన ఏర్పాట్లు కనిపించలేదని పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా నల్లచెరువు వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డును పక్కకు తొలగించి, ఉత్సవాలు ముగిసిన తర్వాత తిరిగి యథాస్థానంలో ఉంచుతున్నారని విమర్శించారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి ప్రశ్నించగా, నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ విషయం దాటవేశారని అరుణ్ గౌడ్ ఆరోపించారు. దీంతో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించిన నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. పండుగల సందర్భంగా ముందస్తు ప్రణాళికతో అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. నిమజ్జన ఏర్పాట్లలో నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని హిందూ వాహిని వనపర్తి శాఖ తరపున అరుణ్ గౌడ్ డిమాండ్ చేశారు.

వనపర్తిలో రోడ్డు ప్రమాదం.. కుటుంబంలో తీరని శోకం

- కన్నకొడుకు మృతితో కన్నీరుమున్నీరు
- దినేష్ తల్లిదండ్రులను ఓదార్చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, అక్టోబరు 22 (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు సింగనమోని దినేష్ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. కన్నకొడుకును కోల్పోయిన తల్లిదండ్రులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ దేవాలయం పెట్రోల్ బంకు టర్నింగ్ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దినేష్ మృతదేహాన్ని ఎమ్మెల్యే వనపర్తి ఏరియా ఆసుపత్రిలో సందర్శించారు. వనపర్తి మండలం మెట్టిపల్లి గ్రామానికి చెందిన శీను, సరిత దంపతుల కుమారుడైన దినేష్ అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుత్రవియోగంతో విషాదంలో ఉన్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఇదే ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న పెబ్బేరు పట్టణానికి చెందిన గణేష్ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. యువకుడి అకాల మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దినేష్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, గణేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సవాల్ స్వీకరించాం.. నీళ్లు తెచ్చి చూపిస్తాం!

- జీఓ ఇవ్వండి.. రిజర్వాయర్లు నింపుతాం!
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి
- మంత్రి జూపల్లి సవాల్‌కు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సమాధానం

వనపర్తి, అక్టోబరు 22 (ప్రజాజ్యోతి): నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లకు నీటిని

తరలించే మార్గాన్ని పరిశీలించి ప్రభుత్వానికి సూచనలు చేసినట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాల్‌ను స్వీకరించి, కుడికిళ్ల సమీపంలో నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న తూము కట్టను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. రెండు పంపుల సామర్థ్యానికి అనుగుణంగా అడ్డంకిని తొలగిస్తే గ్రావిటీ ద్వారా రిజర్వాయర్లకు నీటిని తరలించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం జీఓ జారీ చేసి నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టు అప్పగిస్తే, తామే దగ్గరుండి అడ్డంకిని తొలగించి రిజర్వాయర్లను నీటితో నింపి చూపిస్తామని నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మూడేళ్లుగా నిర్లక్ష్యం చేస్తూ, కుంటిసాకులతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రూ.35 వేల కోట్లు ఖర్చు చేసి, 27 వేల ఎకరాల భూసేకరణతో ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లను సిద్ధం చేశారని తెలిపారు.
ఈ రిజర్వాయర్లలో 70 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం లేదని ఆరోపించారు. జూరాల ద్వారా శ్రీశైలం ప్రాజెక్టులోకి 245 టీఎంసీల నీరు చేరిందని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో 100 టీఎంసీలకు పైగా నీరు ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసం తరలిపోయిందని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం శ్రీశైలంలో 60 టీఎంసీల నీటి లభ్యత ఉందని, 20 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తే వానాకాలం పంటలను కాపాడటంతోపాటు భూగర్భ జలాలను పెంచి ప్రజల నీటి అవసరాలు తీర్చవచ్చని అన్నారు. మంత్రి కృష్ణారావు విమర్శలు, వెటకారపు వ్యాఖ్యలు పక్కనపెట్టి రైతులకు నీళ్లందించే మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, లక్ష్మారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, నందిమల్ల అశోక్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ బీమా, పెన్షన్ పథకాల్లో చేరాలి

- గ్రామీణులకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, అక్టోబరు 22 (ప్రజాజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ బీమా, పెన్షన్ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక భద్రత పొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. హాజరై పలు ప్రభుత్వ పథకాల ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలు ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఏడాదికి రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా రక్షణ పొందవచ్చని వివరించారు. ఇప్పటివరకు ఈ పథకాల్లో చేరని అర్హులు సమీప బ్యాంకులను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని కలెక్టర్ హెచ్చరించారు. బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంచుకోవడంతో పాటు పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో గురువారం వనపర్తి మండలం నాచహల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక సమ్మిళిత పథకాలపై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో ఏడాదికి రూ.436 ప్రీమియంతో, నిబంధనలకు అనుగుణంగా మరణ బీమా కింద రూ.2 లక్షల ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా అర్హతలు, నిబంధనలకు అనుగుణంగా క్రమం తప్పకుండా పొదుపు చేస్తే వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత పొందవచ్చని తెలిపారు. శిబిరంలో యూనియన్ బ్యాంక్ సిబ్బంది వివిధ బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్బీఐ ఏజీఎం ప్రదీప్ చంద్ర, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, ఎల్డీఎం శివకుమార్, డీఎల్‌పీవో రఘునాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అబ్దుల్లా, అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

- పండుగ సాయన్న జీవితం సామాజిక చైతన్యానికి ప్రతీక
- మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించాలి
-జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి బ్యూరో) నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సమాజంలో ధైర్యసాహసాలకు, ప్రజల పట్ల నిబద్ధతకు, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసిన వారి సేవలను స్మరించుకోవడంతో పాటు, వారి జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలని తెలిపారు. పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రను భావితరాలకు తెలియజేయడం ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా యువత ఆయన జీవిత విశేషాలను తెలుసుకొని ధైర్యం, ఆత్మవిశ్వాసం, సేవాభావం వంటి సద్గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. మహనీయుల

జయంతి వేడుకలు కేవలం నివాళులర్పించే కార్యక్రమాలకే పరిమితం కాకుండా, వారి ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రేరణ కల్పించాలని తెలిపారు. సమాజ అభివృద్ధికి విద్య ఎంతో కీలకమని, వెనుకబడిన వర్గాల ప్రజలు విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ముందుకు సాగేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్య ద్వారా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని, ప్రతి కుటుంబం పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమాజంలో సమానత్వం, ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి సమష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, డిఆర్ఓ పాండు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని ఇందిర,డిటిడిఓ కొటయ్య ,ఆర్డీవోలు అర్చన, జనార్దన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, ప్రతినిధులు తదితరులు పాల్గొని పండుగ సాయన్న ముదిరాజ్‌కు నివాళులర్పించారు.

మానోపాడు రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలి..!

రైల్ జన్ సంవాద్'లో ఏఓఎంకు వినతి

ఆలంపూర్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) రైల్వే స్టేషన్ల అభివృద్ధి, ప్రయాణికుల సురక్షిత ప్రయాణమే ధ్యేయంగా చేపట్టిన 'రైల్ జన్ సంవాద్' కార్యక్రమంలో భాగంగా గురువారం ఇటిక్యాల రైల్వే స్టేషన్‌కు వచ్చిన రైల్వే ఏఓఎం అధికారికి స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మానవపాడు సర్పంచ్ రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీటీసీ రజిత మురళీధర్ రెడ్డి, మాజీ రైతు సంఘం అధ్యక్షుడు భీమశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానోపాడు రైల్వే స్టేషన్‌లో హంద్రీ ఎక్స్‌ప్రెస్, తుంగభద్ర ఎక్స్‌ప్రెస్, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలని కోరారు. దీనివల్ల మానవపాడు, వడ్డేపల్లి, రాజోలి మండలాల పరిధిలోని 40 గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం సులభతరమవుతుందని తెలిపారు. అలాగే మానవపాడు స్టేషన్‌ను 119 నంబర్ గేటు వద్దకు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఏఓఎం అధికారి మాట్లాడుతూ. ప్రస్తుతం స్టేషన్‌ను వేరే చోటుకు మార్చడం సాధ్యపడదని, అయితే సూచించిన ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకు తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా డబుల్ ట్రాక్ పనులు శరవేగంగా జరుగుతున్నందున ప్రజలకు ఇంకేమైనా సౌకర్యాలు కావాలంటే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరమేష్ నాయుడు, రంగస్వామి, సోడమధు, ఇబ్రహీం, యువసేన యూత్ అధ్యక్షుడు మధు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

-అణగారిన వర్గాల ఆకలి తీర్చిన యోధుడు పండగ సాయన్న

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశత్వానికి, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ముదిరాజ్

సంఘం సభ్యులు అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో పాలమూరు గడ్డపై పుట్టి,పేద ప్రజల కోసం దొరలు, దేశ్‌ముఖ్‌లు, జమీందార్ల దోపిడీకి వ్యతిరేకంగా ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు పండుగల సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను ముదిరాజులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు ముదిరాజులు పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా పలువురు ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలవబడే పండుగ సాయన్న మన ముదిరాజ్ పులిబిడ్డ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు ఆనాడు నిజం ప్రభువుల ధాన్యం కారాగాన్ని కొల్లగొట్టి వాటిని పేదలకు పంచి పెట్టేవాడు అని అన్నారు. పాలమూరు గడ్డపై పుట్టి, పేద ప్రజల పక్షాన నిలిచి, అన్యాయాలను ఎదిరించి పోరాడిన పండగ సాయన్న పేదల కోసం, అణగారిన వర్గాల కోసం ఆయన సాగించిన పోరాటం, ధైర్యం, సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.
పండగ సాయన్న అనే వ్యక్తి ఒక కులానికి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని ఆనాడు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకున్న మహనీయుడు పండగ సాయన్న అన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన ప్రతి ఒక్కరు కూడా మన ఆరాధ్య దైవమైన పండగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కాకులరాం అశోక్, కట్ట వెంకటేష్, కల్లూరి నాగప్ప,వాకిటి శ్రీనివాస్, వాకిటి నరసింహ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొండయ్య,ఈసరి నాగప్ప,టైలర్ నరేందర్, అనిల్ మేస్త్రి,మధు,ప్యాట వెంకటేష్,టింగిల్ నరసింహులు,ఈసారి హనుమంతు, తిరుపతి అరుణ్ కుమార్,బ్యాటరీ రాజు,కొల్పూరు రాము,దంతనూరు శీను, కావలి రాజు, బుగ్గప్ప మేస్త్రి, శేఖర్ మేస్త్రి, తాయప్ప మేస్త్రి తదితర ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రేవులపల్లి ఎస్ఐ గా బి.తారక బాధ్యతలు స్వీకరణ

ఆలంపూర్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) ధరూర్ మండలం రేవులపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా బి.తారక బుధవారం బాధ్యతలు స్వీకరించారు. డీసీఆర్బీ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆమె ధరూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై రాగ, ఇక్కడ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న నందీకర్ వీఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, జూదం, పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

అయిజ పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో

ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి

ఆలంపూర్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు సభ్యులు గురువారం తెలుగు పేట లక్ష్మమ్మ దేవాలయం ముందు పండగ సాయన్న 174 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ శేక్షావలి ఆచారి,బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. రామచంద్ర రెడ్డి హాజరై పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఊరేగింపు వాహనాలను ప్రారంభించారు. ముదిరాజ్ సంఘం నాయకులు పట్టణ పురవీధుల గుండా పెద్దగా నినాదాలు చేస్తూ ఘనంగా పండుగ సాయన్న జయంతి ఉత్సవాలను నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు. కార్యకర్తలు, ముదిరాజు సంఘం కుల బంధువులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పండుగ సాయన్న స్ఫూర్తితో సామాజిక న్యాయానికి కృషి చేయాలి

వనపర్తి, అక్టోబరు 22 (ప్రజాజ్యోతి): అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ ఓబీసీ నాయకుడు, వనపర్తి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నందిమల్ల చంద్రమౌళి పిలుపునిచ్చారు. గురువారం వనపర్తిలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆదేశాల మేరకు నందిమల్ల చంద్రమౌళి ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ.. పండుగ సాయన్న జీవితం, ఆయన పోరాటాలు, సమాజానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి ప్రజల మన్ననలు పొందిన మహనీయుడని కొనియాడారు. ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత ఆయన జీవితంలో కనిపిస్తాయని పేర్కొన్నారు. సాయన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, పెబ్బేరు మండల అధ్యక్షుడు రాంరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జానకిరాములు, పార్టీ అధికార ప్రతినిధులు జనార్దన్ సాగర్, ముదిరాజ్ సంఘం నాయకులు, మాజీ కౌన్సిలర్ గణేష్, కూరగాయల రవి, పూజారి వెంకటస్వామి, నందిమల్ల నిఖిల్ చంద్ర ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

- అన్యాయాన్ని ఎదిరించి పేదలకు అండగా నిలిచిన పండుగ సాయన్న
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : పండుగ సాయన్న తన కాలంలో సామాజిక అసమానతలను, దోపిడీని ఎదిరించి పేదలకు అండగా నిలిచిన యోధుడు అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పండుగ సాయన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పండుగ సాయన్న దానధర్మాలు చేసిన ప్రజానాయకుడిగా, ప్రజలను దోచుకుంటున్న దొరలు, దేశ్‌ముఖ్‌ల ఆస్తులను పేదలకు పంచిన ఉన్నత వ్యక్తిగా పేరు పొందారని పేర్కొన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించి, అణగారిన వర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోం, మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొని, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహారావు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం గట్టయ్య, ఉపాధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి సదానందం, ఫిషరీస్ ప్రమోటర్ రాజు, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కల్నల్ భిక్షపతి, జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం, ఆర్య కుల క్షత్రియ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి వెంకట మల్లయ్య, టికేవిఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు, సభ్యులు, జిల్లా అధికారులు, ఐడీఓసీ సిబ్బంది, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం..

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పాల్గొన్న బీజేపీ నాయకులు..

పరకాల, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. మనం చేసే చిన్న సహాయం మరొకరి ప్రాణాలను కాపాడగలదని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంపొందించడంతో పాటు, యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, బెజ్జంకి పూర్ణచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, నాయకులు బాసాని సోమరాజు, కక్కు రాజు, మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లూరి దిలీప్ గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం ఆర్థిక చేయూత

- రూ.26,500 అందజేసిన పర్వతగిరి గౌడ సంఘం..
రూ.10 వేల సాయం చేసిన మేషినేని సరోజన

పర్వతగిరి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు పుల్లూరి దిలీప్ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు పర్వతగిరి గౌడ సంఘం, మేషినేని సరోజన ముందుకొచ్చారు. దిలీప్ గౌడ్ కుటుంబ సభ్యులకు పర్వతగిరి గౌడ సంఘం తరఫున రూ.26,500, మేషినేని సరోజన తరఫున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మొత్తం రూ.36,500 అందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం, కష్టకాలంలో తోడ్పాటు అందించడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. దిలీప్ గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం సభ్యులు అందించిన సహాయంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి గౌడ సంఘం అధ్యక్షుడు తీగల వీరస్వామి గౌడ్, ఉపాధ్యక్షుడు కక్కర్ల యాకాంరం గౌడ్, కార్యదర్శి మడ్డి వెంకన్న గౌడ్, మేచినేని వంశీ, గిరిగాని యాకన్న గౌడ్, రంగు జనార్దన్ గౌడ్, మాజీ ఎంపీపీ రంగు కుమార్ గౌడ్, ఫర్టిలైజర్ వ్యాపారి రంగు కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ బండి సంతోష్ గౌడ్, చీకటి యాకన్న గౌడ్, ముంజ శ్రావణ్ గౌడ్, చిర్రా శేఖర్ గౌడ్, బందారపు రంజిత్ గౌడ్, తాళ్లపల్లి వెంకన్న గౌడ్, దయాకర్ గౌడ్, సమ్మసాయిల గౌడ్, బైరి రాజశేఖర్, దుబాయ్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- ప్రయాణికుల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) : ములుగులో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ బస్టాండ్ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లా కేంద్రంలోని మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క పరిశీలించారు. ఫ్లోరింగ్, నిర్మాణ పనులతో పాటు ఇతర పనుల పురోగతిని పరిశీలించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంలో బస్టాండ్ కీలకమని తెలిపారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. పనుల వేగంతో పాటు నాణ్యతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని సూచించారు. తాగునీరు, మరుగు దొడ్లు, కూర్చునే సదుపాయాలు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిగిలిన పనులను సమన్వయంతో పూర్తి చేసి, బస్టాండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాగుభూమి సంరక్షణపై రైతులకు అవగాహన..

పరకాలలో ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమం..

పరకాల, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : సాగుభూమి సంరక్షణ, భూసార పరిరక్షణపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30 వరకు జిల్లావ్యాప్తంగా 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వి.విజయ్ చంద్ర తెలిపారు. గురువారం పరకాల రైతువేదికలో నిర్వహించిన ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాగుభూమి సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులు నేల పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులను వినియోగించాలని సూచించారు. అధిక రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, పంట మార్పిడి పద్ధతులను అనుసరించాలని తెలిపారు. వరి కోతల అనంతరం ఖాళీగా ఉండే భూముల్లో పప్పుధాన్యాలు, ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చన్నారు.

పంట వ్యర్థాలను తగలబెట్టకుండా నేలలో కలిపి దున్నడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంతో పాటు వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులను తట్టుకునే సుస్థిర వ్యవసాయ విధానాలను రైతులు పాటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖాధికారి, ఏడీఏ అవినాష్ వర్మ, పీఏసీఎస్ చైర్మన్లు గుండెబోయిన నాగయ్య, నల్లెల లింగమూర్తి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈఓ పరకాల శరత్, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజావీరుడు పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

పర్వతగిరి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలో ముదిరాజుల ఆరాధ్య వీరుడు, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రసిద్ధి చెందిన పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రావుల రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. నిజాం పాలన కాలంలో దొరలు, దేశ్‌ముఖ్‌ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజావీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజల పక్షాన నిలిచి, సంపన్నుల నుంచి సంపదను తీసుకొని పేదలకు పంచిన ధీరుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అల్లాడి ఎల్లస్వామి, ధోని దేవేందర్, టౌన్ అధ్యక్షుడు నిరటి వెంకన్న ముదిరాజ్, ఏఎంసీ జిల్లా డైరెక్టర్ గొడుగు బిక్షపతి ముదిరాజ్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ అల్లాడి నరసయ్య ముదిరాజ్, మండల యువజన అధ్యక్షుడు పిట్టల రాజు ముదిరాజ్, మండల కార్యదర్శి గుర్రం యాదగిరి, పులుగుజ్జు రాజు, టౌన్ ఉపాధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు, యువజన కార్యదర్శి నిరటి రమేష్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల మత్స్యశాఖ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర గర్వించదగ్గ వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్

- పాలకుర్తిలో 174వ జయంతి వేడుకలు
- విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన సాయన్న వీరత్వం, సేవలను స్మరించుకున్న నాయకులు

పాలకుర్తి అక్టోబర్ 22/ ప్రజా జ్యోతి : చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్న వీరుడు పండుగ సాయన్న 174 వ జయంతి వేడుకలను గురువారం నియోజక వర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని పురస్కరిం చుకుని సాయన్న విగ్రహ ప్రతిష్ఠ కమిటీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం విగ్రహ ప్రతిష్ఠకు శంకు స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మామిండ్ల సోమయ్య (ఎంఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజికవర్గ ప్రతి నిధులు పాల్గొని పండుగ సాయన్న సేవలను, వీరత్వాన్ని స్మరించుకున్నారు.

భావితరాలకు స్ఫూర్తిదాయకం పండుగ సాయన్న ముదిరాజ్ జీవితం : ఈ సందర్భంగా మామిండ్ల సోమయ్య మాట్లాడుతూ, పండుగ సాయన్న కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మాత్రమే కాదని, వారి జీవితం, పోరాట స్ఫూర్తి సమాజనికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. చరిత్రలో పండుగ సాయన్నకు విశిష్టమైన స్థానం ఉందని, వారి వీరత్వాన్ని, సేవలను నేటి తరంతో భావి తరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. చరిత్రలో అనేక మంది వీరులు, ప్రజల కోసం పోరాడిన వ్యక్తులు కాలక్రమంలో తగిన గుర్తింపునకు నోచుకో లేదని, అలాంటి మహా నీయుల జీవితాలను వెలుగులోకి తీసుకు రావడం సమాజ బాధ్యతని తెలిపారు. పండుగ సాయన్న చరిత్రను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా వారి పోరాట స్ఫూర్తి ప్రజలకు తెలిపాలన్నారు.

విగ్రహ ప్రతిష్ఠతో చరిత్రకు గుర్తింపు : పాలకుర్తి కేంద్రంలో పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ కోసం శంకుస్థాపన చేయడం ఈ కార్యక్రమంలో ముఖ్య ఘట్టంగా నిలు స్తుందని, మహనీయుల విగ్రహాలు కేవలం స్మారక చిహ్నాలుగా మాత్రమే కాకుండా, వారి జీవితాలను, ఆశయాలను, పోరాటాలను నిరంతరం గుర్తుచేసే స్ఫూర్తి కేంద్రాలుగా నిలు స్తాయని తెలిపారు. పండుగ సాయన్న విగ్రహ ప్రతిష్ఠ ద్వారా వారి చరిత్రను ప్రజలకు తెలియ చేయడంతో కొత్త తరానికి వారి గురించి తెలుసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్, కార్యదర్శి జీడి నిరం జన్, వార్డు సభ్యులు కవితశోభన్, దాసరి అనూష మధు, కత్తి దస్తగిరి, సొసైటీ మాజీ కార్యదర్శి మామిండ్ల యాకయ్య,,మామిండ్ల తప్ప యాకయ్య, జీడి మనోహర్, సోమేశ్వర్, సమ్మయ్య, ముద్దుల బోయిన నరసయ్య, మామిండ్ల సొమ్మల్లు, రేగుల కృష్ణ, అంబటి సోమయ్య, సేరు సమ్మయ్య, వెంకన్న, సోమయ్య,ఎల్లబోయిన ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి రైతు వేదికలో అపరిశుభ్రత తాండవం!

పరిశుభ్రతపై అధికారుల నిర్లక్ష్యమా? రైతులకు తప్పని అవస్థలు!

పర్వతగిరి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో బాత్‌రూమ్‌లు ఉన్నప్పటికీ అవి మురికిగా ఉండటంతో వినియోగించలేని పరిస్థితి నెలకొందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రైతు వేదికలో కనీస పరిశుభ్రతను పాటించకపోవడం పట్ల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతు వేదికకు వివిధ గ్రామాల నుంచి రైతులు సమావేశాలు, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాల కోసం వస్తుంటారు. అలాంటి చోట మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రజలకు ఉపయోగపడాల్సిన సదుపాయాలు నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారితే వాటిని ఏర్పాటు చేసిన ప్రయోజనం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించేనా? : సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, నిర్వహణ బాధ్యులు వెం టనే స్పందించి బాత్‌రూమ్‌లను శుభ్రం చేయించి, నిరం తర పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. రైతుల ఆరోగ్యం, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీతో ఘన నివాళులు

జనగామ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జనగామ పట్టణంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జనగామ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొని, విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు అందించిన సేవలు పోలీస్ శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పోలీసుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై నరసయ్య, ఎస్సై రతీష్, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దసరా సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న వలభోజు బ్రహ్మాచారి

జనగామ, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : జనగామ మండలంలోని సిద్ధంకి గ్రామం లో దసరా పండుగను పురస్కరించుకుని గ్రామానికి చెందిన వలభోజు బ్రహ్మాచారి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, సిరిసంపదలను తీసుకురావాలని కోరుకున్నారు.

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు..

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ ధైర్యసాహసాలు, ప్రజల కోసం ఆయన చేసిన సేవలను అధికారులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు స్మరించుకున్నారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ వారి సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ సంగు వెంకట్రాజం, ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వివిధ సంఘాల ప్రతినిధులు దేవేందర్ ముదిరాజ్, పొన్నం రాజ్, పులి రజనీకాంత్, పొన్నం మొగిలి, బండి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరైన మోకుదెబ్బ

వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

నర్సంపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) : నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన మోకుదెబ్బ జిల్లా కోశాధికారి మర్ద గణేష్,రమేష్ గౌడ్, కమలాకర్ గౌడ్ ల తండ్రి కీ.శే.మర్ధ లక్ష్మి నర్సయ్య గౌడ్(చిన్న)దశ దిన ఖర్మ కార్యక్రమం గురువారం జరిగింది.గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీ.శే.లక్ష్మి నర్సయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్,రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి కందుల శ్రీనివాస్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,నర్సంపేట మండల అధ్యక్షులు జనగాం మల్లి కార్జున్ గౌడ్,చింతల రాజు గౌడ్,తడుక కొమురయ్య గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు గోడిశాల వెంకటేష్ గౌడ్, మర్ద సతీష్ గౌడ్, కక్కెర్ల సూరయ్య గౌడ్, జనగాం సాయి కుమార్ గౌడ్, మర్ద రవి గౌడ్, మర్ద సతీష్ గౌడ్, గోడిశాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
నకిరేకల్ మండలం కడపర్తి గ్రామ శివారులో రూ.200 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల

వీరేశం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. పాఠశాల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులతో కూడిన ఆధునిక విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాఠశాల నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

పట్టభద్రుల ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

త్రిపురారం అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని కంపసాగర్ గ్రామంలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్న త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలంపల్లి జానయ్య, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ

అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సలహాదారుడు అనుముల శ్రీనివాస రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, సీనియర్ నాయకులు గొపగాని శ్రీనివాస్, మాజీ పాక్స్ చైర్మన్ అనుముల అనంత రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి, రంగా రెడ్డి, హుస్సేన్, పిబి రవి, అవిరెండ్ల వీరయ్య, డ్రిప్ వెంకట్ రెడ్డి, సర్పంచ్ కొండా రమాదేవి భాస్కర్, వార్డు మెంబర్స్ మీసాల సైదులు, అవిరెండ్ల రవి, మైనం సైదులు, కలకొండ శ్రీను, అవిరెండ్ల శివ, అవిరెండ్ల వెంకయ్య, బొజ్జ సోమయ్య, బందరపు యాదగిరి, యల్లావుల కృష్ణ, శ్రీను, అవిరెండ్ల జానయ్య, అవిరెండ్ల అశోక్, పరంగి నాగరాజు, ఇరిగి సైదులు, ప్రభాకర్, మైనం యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు

దేవరకొండ, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి) :
దసరా శరన్నవరాత్రుల సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పట్టణంలోని 16వ వార్డులో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో దుర్గామాతను

దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 9వ వార్డులో ప్రతిష్ఠించిన అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.
ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని, రైతులు, కూలీలు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, హనుమంతు వెంకటేష్ గౌడ్, మారుపాకుల సురేష్ గౌడ్, వాంకునావత్ బిక్కు నాయక్, మద్దిమడుగు రామస్వామి, గుద్దేటి మాదవి సత్యం, నల్లగాసు వీరయ్య, బొడ్డుపల్లి వరసాలా, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆరో వార్డు బహదూర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దొంతుల పరశురాములు కుటుంబ సభ్యులను

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షమయ్యగౌడ్ యువసేన సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాయపురం నరసింహులు, ఆలేరు పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, నాయకులు ఎల్లేష్, మహేష్ ,రాములు, శ్రీశైలం హరికృష్ణ ,గురేమియా, చందు ,సంతోష్ ,సరేష్, హరికృష్ణ ,సత్తయ్య, విష్ణు ,సందీప్ తదితరులు ఉన్నారు.

గురుకులాల స్ఫూర్తిని కొనసాగిస్తున్న స్వేరో నెట్వర్క్

ఎస్ ఆర్ శంకరన్ ను స్మరించుకుంటూ ఘనంగా స్వేరో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
పేద విద్యార్థుల ఉన్నతికి "అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం" లక్ష్యంగా కృషి..

తుంగతుర్తి, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి):
ఐఏఎస్ అధికారిగా ఉంటూ నాటి ప్రభుత్వ సహకారంతో గురుకులాల స్థాపనకు కృషిచేసి

ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నతికి బాటలు వేసిన ఎస్.ఆర్ శంకరన్ జయంతి ని పురస్కరించు కొని గురుకులాల మాజీ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ (వాలంటరీ అడిషనల్ డీజీపీ) నేతృత్వంలో స్థాపించిన స్వేరోస్ డే ఆవిర్భావ వేడుకలను గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో సీనియర్ స్వేరో నాయకులు కొండగడుపుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వేరో రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నరసయ్య మాట్లాడుతూ... ఐఏఎస్ అధికారిగా ఉంటూ ఎంతో మంది పేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేదరికం నుంచి ఎన్నో కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి ఎస్ఆర్ శంకరన్ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గురుకులాల మాజీ కార్యదర్శి రిటైర్డ్ ఐపిఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో నెట్వర్క్ ను స్థాపించి అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే నాలుగు ప్రధాన నినాదాలతో స్వేరో సంస్థ పేద బిడ్డల జీవితాలను ప్రపంచానికి కేంద్ర బిందువుగా నిలబెట్టాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు. పేద బిడ్డలకు ఉన్నత విద్య అందించాలని లక్ష్యంతో ఎస్.ఆర్ శంకరన్ స్థాపించిన గురుకులాల స్ఫూర్తిని కొనసాగిస్తూనే డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ "స్వేరోస్ డే" ను నామకరణం చేశారని గుర్తు చేశారు. మలావత్ పూర్ణ, ఆనంద్ లను ఎవరెస్టు శిఖరం ఎక్కించి "మేము ఎవరి కంటే తక్కువ కాదు"అని స్వేరోలు నిరూపించారని తెలిపారు. డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రేరణతో నేడు స్వేరోలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు కొండగడుపుల నవీన్, గుండగాని మహేష్, చింతకుంట్ల పరమేష్, పసుపులేటి చింటూ, గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కరువు మండలాలను ప్రకటించాలి

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి
ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మట్టపల్లి అంజయ్య డిమాండ్

అనంతగిరి(ప్రజా జ్యోతి) అక్టోబర్ 22:
తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభావిత ప్రాంతాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి, రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మట్టపల్లి అంజయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం, బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడకపోవడం వంటి కారణాలతో ఈ ఏడాది తెలంగాణలో సాధారణం కంటే సుమారు 23 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 320 మండలాల పరిధిలోని 12,760 గ్రామాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. వీటిలో 11,479 గ్రామాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, బోర్లు, బావులు ఎండిపోవడంతో వ్యవసాయానికి, తాగునీటికి తీవ్ర కొరత ఏర్పడిందని తెలిపారు. రైతులు పంటలకు నీరు అందించలేక ఇబ్బందులు పడుతుండగా, వ్యవసాయ పనులు లేక రైతు కూలీలు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు తగిన కరువు సహాయక చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమని విమర్శించారు. మరోవైపు రోజుకు మూడు నుంచి ఐదు గంటల వరకు విద్యుత్ కోతలు విధిస్తుండటంతో రైతులు పంటలకు నీరు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికే అప్పులు, పెట్టుబడి ఖర్చులతో సతమతమవుతున్న రైతులపై విద్యుత్ కోతలు, సాగునీటి కొరత మరింత భారాన్ని మోపుతున్నాయని పేర్కొన్నారు. పెట్టుబడి వ్యయం పెరిగి, దిగుబడులు తగ్గడంతో రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, సంబంధిత మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. రైతు కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించడంతో పాటు పశువులకు పశుగ్రాసం, ప్రజలకు తాగునీరు అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే విద్యుత్ కోతలను తక్షణమే నివారించి వ్యవసాయానికి రోజుకు తొమ్మిది గంటల పాటు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతుల పంట రుణాలను వడ్డీ రహితంగా రీషెడ్యూల్ చేయడంతో పాటు రుణాల వసూళ్లను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు, రైతు కూలీల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని మట్టపల్లి అంజయ్య విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పోలీస్ అమరవీరులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఘన నివాళులు

దేవరకొండ, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) :
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 22న పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమర వీరులకు నివాళులర్పించి, జోహార్లు అర్పించారు.అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటీ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. 1959 అక్టోబర్ 21న

లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా దళాలతో జరిగిన ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన పది మంది భారతీయ పోలీసు జవాన్ల త్యాగాలకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, పందిరి జ్యోతి, పందిరి వెంకన్న, జయలక్ష్మి , సాయి, ఎస్‌బీఐ సీనయ్య, శివ, ఆకాష్, సన్నీ, శ్రీకాంత్, సబీర్, స్నేహాల్‌తో పాటు క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

బండారు దత్తాత్రేయను కలిసిన శంకర్

ఆలేరు అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కిసాన్ మోర్చా జిల్లా మీడియా కన్వీనర్ కంతుల శంకర్ గురువారం అలాయి బలై కార్యక్రమంలో బండారి దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి

పుష్పగుచ్ఛం అందించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఐక్యత సోదరా భావాన్ని ప్రోత్సహించడం కుల మత రాజకీయ వేదాలు పక్కన పెట్టి అందరూ ఆప్యాయంగా కలుసుకోవడం అలాయ్ బలై అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సంపత్, బిజెపి జిల్లా కౌన్సిలర్ నెంబర్ నరేందర్ భాను గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గురువుకు ఘన సన్మానం.. శిష్యుల గురుభక్తికి నీరాజనం

జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బూడిద శ్రీనివాస్‌కు ఆత్మీయ అభినందన సభ

ఆలేరు లక్ష్మీ గార్డెన్‌లో ఘనంగా సత్కరించిన అమ్మనబోలు 2002–2003 పదో తరగతి పూర్వ విద్యార్థులు

పూర్వ గురువుల సమక్షంలో ఆత్మీయ వేడుక.. గురువు–శిష్యుల అనుబంధానికి నిదర్శనం

ఆలేరు, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):
ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న గురువులను గౌరవించుకోవడం సమాజానికి గర్వకారణం. ఈ స్ఫూర్తిని చాటిచెప్పేలా యాదాద్రి వేస్తాయని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయి ఎన్నో సంవత్సరాలు గడిచినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును గుర్తుంచుకుని, ఆయన సాధించిన విజయాన్ని తమ విజయంగా భావిస్తూ సన్మానించడం గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు.

భువనగిరి జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బూడిద శ్రీనివాస్‌ను అమ్మనబోలు గ్రామానికి చెందిన 2002–2003 విద్యా సంవత్సరపు పదో తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఆలేరులోని లక్ష్మీ గార్డెన్‌లో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ గురువుపై ఉన్న గౌరవం, అభిమానాన్ని చాటుకున్నారు.

గురువు సేవలకు గుర్తింపుగా ఆత్మీయ సత్కారం:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టంగుటూరులో సీనియర్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్‌గా విధులు నిర్వహిస్తున్న బూడిద శ్రీనివాస్ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి మార్గదర్శకత్వం అందించిన గురువును గౌరవించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

విద్యార్థుల జీవితాల్లో గురువుల పాత్ర అమూల్యం:

విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ఉపాధ్యాయులేనని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. గురువులు అందించే విద్య, మార్గదర్శకత్వం విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బూడిద శ్రీనివాస్ తమకు గర్వకారణంగా నిలిచారని, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం ద్వారా విద్యారంగంలో మరింత స్ఫూర్తి, ప్రోత్సాహం కలుగుతాయని అన్నారు.

పూర్వ గురువుల సమక్షంలో.. ఆత్మీయ వేడుక ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు సిఎచ్ వెంకటచలం, అంబాజీ పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ గురువుల సమక్షంలో పూర్వ విద్యార్థులు మరో గురువును సన్మానించడం గురువు–శిష్యుల మధ్య ఉన్న అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది.పూర్వ విద్యార్థులు గొర్ల సిరియాల, గనగాని పద్మ, బీస కృష్ణంరాజు, ఆలేటి నరేష్, బి. పరమేశ్, కే. కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని బూడిద శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

గురువు సాధించిన గౌరవం.. శిష్యులు అందించిన సన్మానం!:

చదువు చెప్పిన గురువును జీవితాంతం గుర్తుంచుకోవడం, ఆయన సేవలను గౌరవించడం ప్రతి విద్యార్థికి ఆదర్శమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.
ఆత్మీయత, ఆనందం, గురుభక్తి నిండిన ఈ సన్మాన కార్యక్రమం పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేసింది. గురువు పట్ల తమకున్న కృతజ్ఞతను ఘనంగా చాటుకున్న అమ్మనబోలు పూర్వ విద్యార్థుల ప్రయత్నం పలువురి ప్రశంసలు అందుకుంది.

రూ.1.25 కోట్లతో పేరూరు సోమేశ్వర స్వామి ఆలయ గోపురాల నిర్మాణం

హాలియా,అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)
పేరూరు శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ఆలయంలో రెండు రాజగోపురాలు,విమాన గోపుర నిర్మాణాల కోసం రూ.1.25 కోట్లతో చేపట్టనున్న పనులకు గురువారం వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు,వేదాశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చారిత్రక ప్రాశస్త్యం కలిగిన పేరూరు సోమేశ్వర స్వామి దేవాలయంలో గోపుర నిర్మాణాల ద్వారా ఆలయ ప్రాచీన వైభవాన్ని మరింత ఇనుమడింపజేయనున్నట్లు తెలిపారు.రూ.1.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రెండు రాజగోపురాలు, విమాన గోపుర నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు.నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పురాతన దేవాలయాల పరిరక్షణ, పునర్నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్,రావుల చిన్న బిక్షం, వెంపటి శ్రీనివాస్ డైరెక్టర్ గౌస్ దేవాదాయ శాఖ నల్లగొండ అసిస్టెంట్ కమిషనర్ కే. భాస్కర్,ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి,కొండూరు శోభన్ బాబు,కార్యనిర్వహణాధికారి ఇంద్రసేనారెడ్డి,దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మైనర్ల చేతుల్లో ట్రాక్టర్లు.. అధికారుల పర్యవేక్షణ ఏది?

● ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి) అక్టోబర్ - 22 : గ్రామీణ ప్రాంతాల్లో మైనర్లు ట్రాక్టర్లు నడుపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మండల కేంద్రం తో పాటు మండలం లోని గ్రామాల్లో బాలురు ట్రాక్టర్ డ్రైవింగ్ చేయడం మామూలు అయిపోయింది. మండల కేంద్రం లో గురువారం జాతీయ రహదారి పై రెండు ట్రాక్టర్ లను చిన్న పిల్లలే ట్రాక్టర్ లను నడుపుతున్న దృశ్యం చూడవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవసరమైన వయస్సు లేని బాలురు ట్రాక్టర్ల స్టీరింగ్ పట్టి రోడ్లపై తిరుగుతుండటం ప్రజల భద్రతకు ముప్పుగా మారుతోంది. ఇలాంటి ఘటనలపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ట్రాక్టర్ నడపడం సాధారణ విషయం కాదు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా

ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంది. మైనర్లకు ట్రాక్టర్లు అప్పగిస్తున్న యజమానులు, తల్లిదండ్రులు తమ బాధ్యతను గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి, మైనర్ల చేతుల్లోకి ట్రాక్టర్లు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే చర్యలు తీసుకుని ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● ప్రాంతీయ మేనేజర్ కృష్ణ

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ ప్రాంతీయ మేనేజర్ ఎస్.వి.జి.కృష్ణ కోరారు. నిజామాబాద్ రీజియన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు, అదేవిధంగా నగరాల నుంచి తిరిగి గ్రామాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలు తమ

ప్రయాణాలను సులభంగా, సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకోవడానికి టీజీఎస్ఆర్టీసీ ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉంచిందన్నారు. ప్రయాణికులు www.tgsrtcbus.in వెబ్‌సైట్‌ను, అందుబాటులో ఉన్న బస్సు సర్వీసుల వివరాలను తెలుసుకోవడంతో పాటు ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రయాణికులు ముందుగానే ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవడం ద్వారా తమ ప్రయాణాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పండగ సాయన్న జయంతి ఘనంగా నిర్వహించారు. గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కెంపు నాగరాజు,రాష్ట్ర నాయకులు పోతంకల్ లక్ష్మీనారాయణ, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెతుకు శివకుమార్ ,యూత్ విభాగం అధ్యక్షులు పెంచల మహేష్, ముదిరాజ్ నాయకులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌ను కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : ఇటీవల నూతనంగా ఎన్నికైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ డాక్టర్ సీను నాయక్, ట్రెజరర్ కెంపుల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రంజిత్ సింగ్, జగన్ మోహన్ గౌడ్, సభ్యులు పద్మ సుభాష్ లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజా సేవయే లక్ష్యంగా

ముందుకు వెళ్లాలని సూచించారు. సొసైటీ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని సందర్శించాలని సొసైటీ ప్రతినిధులు కోరగా, తప్పకుండా తొందరలోనే రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, భవనం పరిశీలనకు వస్తానని చెప్పారు.

టెక్రియల్ చెరువులో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం

● భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన కార్యక్రమం

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజలందుకున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని టెక్రియల్ చెరువులో పూర్తి చేసినట్లు దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. టెక్రియల్ చెరువు వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించడంతో నిమజ్జన కార్యక్రమం పూర్తయింది. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవ కమిటీలకు, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు పోలీసులు సహకరించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జన ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు- టిప్పర్ ఢీ
త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాజ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 22 లింగంపేట మండలం ఎల్లమ్మ తండా సమీపంలో టిప్పర్ డ్రైవర్ బీభత్సం సృష్టించాడు అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో రెండు వాహనాలు కల్వర్టులో ఇరుక్కుపోయాయి, బస్సు డ్రైవర్ రాజు అప్రమత్తంగా వ్యవహరించి బస్సును నియంత్రించడంతో పెను ప్రమాదం తప్పింది బస్సులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి ప్రమాదం జరిగిన వెంటనే టిప్పర్ డ్రైవర్ పరార్ అయ్యాడు.

ఘనంగా కొమరం భీమ్ జయంతి

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 22 లింగంపేట మండలం కోర్పో ల్ గ్రామంలో ఆదివాసి నాయక పోడు సేవా సంఘం ఆధ్వర్యంలో కొమరం భీం జయంతిని ఘనంగా నిర్వహించారు ఆదివాసీల హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీం సేవలు చిరస్మరణీయమన్నారు, ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా వెంకట్ తో పాటు నాయకపోడు సేవా సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

దసరా సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావును
కలిసిన సైదాపూర్ సర్పంచ్ రాధిక రామా గౌడ్

● హైదరాబాద్‌లో హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వక భేటీ

కొండాపూర్ ప్రజా జ్యోతి దసరా పండుగను పురస్కరించుకొని సైదాపూర్ గ్రామ సర్పంచ్ రాధిక రామా గౌడ్ హైదరాబాద్‌లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో ఆయనతో పాటు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో మల్లా గౌడ్, బుచ్చి రెడ్డి, నరహరి

రెడ్డి, శివరాజ్ గౌడ్, మనోహర్ గౌడ్, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగాయత్ సమాజ్ ఆత్మీయ సమ్మేళనం

● పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

● అలై బలైతో ఆత్మీయ పలకరింపులు

జహీరాబాద్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్) విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకొని లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ లోని లింగాయత్ సమాజ్ భవనంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమ్మేళనానికి హాజరైన లింగాయత్ సమాజ్ ప్రతినిధులు, సభ్యులను వారు ఆత్మీయంగా పలకరించారు. దసరా పండుగ సంప్రదాయంలో భాగంగా అలై బలై నిర్వహించి, పరస్పరం శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఈ కార్యక్రమం ఆప్యాయత, సోదర భావం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. అనంతరం మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ దసరా పండుగ విశిష్టతను వివరిస్తూ, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీక అని పేర్కొన్నారు. పండుగలు ప్రజల మధ్య స్నేహ సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు, ఐక్యత మరియు సౌభ్రాతృత్వ భావాలను పెంపొందిస్తా యని తెలిపారు. సమాజం లోని ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం సోదర భావంతో మెలుగుతూ పండుగలను ఆనందోత్సవాలతో జరుపు కోవాలని ఆకాంక్షించారు. లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ టీజీఐడీసీ చైర్మన్ తన్వీర్, కౌన్సిలర్ కవిత అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంత రావు పాటిల్, భాస్కర్ రెడ్డి, లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు రాజశేఖర్ శెట్కార్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నామ రవి కిరణ్, లింగాయత్ సమాజ్ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలి

● డీలర్లకు ట్రేడ్ లైసెన్స్, సెస్సు చెల్లింపులపై అవగాహన సదస్సు

రాయికోడ్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి): రైతులకు పారదర్శకమైన మార్కెటింగ్ సేవలు అందించడంతో పాటు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ నిబంధనలను ప్రతి వ్యాపారి తప్పనిసరిగా పాటించాలని సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్ సూచించారు.గురువారం రైతు వేదికలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో ట్రేడ్ లైసెన్స్, సెస్సు చెల్లింపులు, పత్తి కొనుగోళ్లపై డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందడంతో పాటు, లైసెన్స్ మంజూరు,పునరుద్ధరణకు సంబంధించిన నిబంధనలు పాటించాలని సూచించారు.వర్తించే ఫీజులు, సెస్సును నిర్ణీత విధానంలో చెల్లించాలని, వ్యాపార లావాదేవీలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నిబంధనల అమలుతో మార్కెటింగ్ వ్యవస్థలో పారదర్శకత పెరిగి రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాయికోడ్--మునిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్‌లో అక్రమ వసూళ్లు, అనధికారిక లావాదేవీలకు తావులేకుండా చూడాలని

అన్నారు. రైతులు విక్రయించే పంటలకు సరైన తూకం వేయడం, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం, సకాలంలో చెల్లింపులు జరపడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డీలర్లకు సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, రాయికోడ్ మండల వ్యవసాయ అధికారి సారిక మాట్లాడుతూ, పత్తి కొనుగోళ్ల సమయంలో నాణ్యత పరిశీలన, సరైన తూకం, కొనుగోలు వివరాల నమోదు, రైతులకు చెల్లింపుల విషయంలో నిబంధనలు పాటించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, దేవాదాయ శాఖ చైర్మన్ సతీష్ కులకర్ణి,

రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేదార్‌నాథ్ పాటిల్, యువ నాయకుడు ప్రభాకర్, యూసుఫ్‌పూర్ సర్పంచ్ సంగారెడ్డి, మునిపల్లి మండల వ్యవసాయ అధికారి అనిత, రాయికోడ్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రాయికోడ్--మునిపల్లి మండలాల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్, హరీష్ రావులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన జీఎంఆర్

● ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ మర్యాదపూర్వక భేటీ

కల్హేర్, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావులను జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుర్రపు మచ్చేందర్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని, విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని మచ్చేందర్ ఆకాంక్షించారు. ప్రజలకు అభివృద్ధి, శ్రేయస్సు చేకూరాలని కోరుకున్నారు.

దసరాపండుగ సందర్భంగా
అలాయ్ బలాయ్ కార్యక్రమం

వట్పల్లి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి తేదీ: 23 అక్టోబర్ 2026, శుక్రవారం సమయం: ఉదయం 11:00 గంటలకు వేదిక: ఎం.ఎస్. ఫంక్షన్ హాల్, తాడ్డన్‌పల్లి ఎక్స్ రోడ్ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. కావున వట్టిపల్లి మండల్.కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి. వట్టిపల్లికాంగ్రెస్ అధ్యక్షులు విశ్వాస్ విశ్వాస్ కాంగ్రెస్ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు అందరూ హాజరు కాంగ్రెస్ పెద్దలు చిన్నలు కార్యకర్తలు వట్టిపల్లి మండల్ కార్యకర్తలు హాజరు కావాలని కోరుచున్నాము.

పక్కగా భూ రీ సర్వే

● జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

అక్టోబర్ 22 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : పక్కగా భూ రీ సర్వే చేసి భూ తగాదాలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. పక్కగా భూ సర్వే నిర్వహించి , రైతులకు భూ తగాదాలు లేకుండా చూడాలన్నారు. ఇప్పటికే 1200 ఎకరాల్లో భూ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులందరూ పక్కా వివరాలతో సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో తూప్రాన్ బావయ్య ఎ డి ల్యాండ్ సర్వే కిషన్, తాహాసిల్దార్ ఆంజనేయులు, నాగరాజు,ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న అందరికీ స్ఫూర్తిదాయకం

● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

అక్టోబర్ 22 మెదక్ జిల్లా బ్యూరో ప్రజా జ్యోతి : అణగారిన, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పండుగ సాయన్న కనబరిచిన ధైర్యసాహసాలు, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం మెదక్ కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ లో పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆనాటి భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న వీరోచితంగా పోరాడారని కొనియాడారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిన ఆయన ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పండుగ సాయన్న ఒక వర్గానికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ వో రామచంద్ర రాజు, క్యాంప్ ఆఫీస్ కార్యాలయ సిబ్బందికి తదితరులు పాల్గొన్నారు.కలెక్టరేట్లో డి ఆర్ వో అంబదాస్ రాజేశ్వర్ రాజేశ్వర్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్ ముది రాజ్ సంఘం నాయకులు, యువజన సంఘాలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సంపూర్ణేష్ బాబు సహాయం

● నవరాత్రులు పూజలు అందుకున్న చీరల పంపిణీ
● సిబ్బందిని శాలువాలతో సత్కరించిన సినీ నటుడు సంపూర్ణేష్ బాబు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):– తన స్వగ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులకు సినీ నటుడు సంపూర్ణేష్ బాబు చీరలు పంపిణీ చేయడంతో పాటు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురువారం సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు స్ఫూర్తితో తన స్వగ్రామమైన సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు తన వంతు సహాయం చేయడం జరిగిందన్నారు . దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి పూజలు అందుకున్న పవిత్రమైన చీరలను కార్మికులకు అందజేసినట్లు తెలిపారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలను అనారోగ్య సమస్యల నుంచి కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఎండనక, వాననక నిరంతరం శ్రమించే సఫాయి కర్మచారులు, మల్టీపర్పస్ వర్కర్ల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి గౌరవించాలని అన్నారు. వారికి సహకరించడం సామాజిక బాధ్యతగా భావించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణకు తోడ్పడాలని సూచించారు.సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సేవలకు గుర్తింపుగా తన వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జేపీ యాదవ్, వెంకటేష్ గౌడ్, మధు త్రిమూర్తి ముదిరాజ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

● మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ అమర్ రెడ్డి
● తొగుట మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలపై చర్చ

తొగుట, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కరించడానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి సూచించారు. తొగుట మండల కేంద్రంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఏడిఏ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా చెరుకు విజయ్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి లభ్యతపై ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటిని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గత మండల సర్వసభ్య సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో

తొగుట మండలంలోని 233 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు పట్టాల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రహదారులపై ఏర్పడిన గుంతల వల్ల ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటిని పూడ్చేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు భూముల సర్వేకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మండలానికి సర్వేయర్‌ను నియమించాలని సమావేశంలో తీర్మానించారు. గ్రామాల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులు గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న ఆశయ సాధనకు
ముదిరాజులంతా ఐక్యంగా పోరాడాలి..!

● ఎల్లంపల్లిలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు
● భారీ బైక్ ర్యాలీ, జెండా ఆవిష్కరణ చేసిన నాయకులు

టేక్మాల్, అక్టోబర్ 22: (ప్రజాజ్యోతి ప్రతినిధి.) ముదిరాజ్ సమాజం రాజకీయంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కంది మాణెయ్య పిలుపునిచ్చారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లంపల్లిలో, ఎల్లంపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.

రెత్తిన బైక్ ర్యాలీ

ఈ వేడుకల సందర్భంగా ఎల్లంపల్లి గ్రామం నుండి టేక్మాల్ చౌరస్తా మీదుగా పట్టణ పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకులు ముదిరాజ్ జెండాలు చేతబూని, డిజే పాటల హోరులో ఉత్సాహంగా డాన్స్ చేస్తూ ర్యాలీని విజయవంతం చేశారు. అనంతరం ఎల్లంపల్లిలో ముదిరాజ్ సంఘం జెండాను ఘనంగా ఆవిష్కరించారు.

పేదల బాంధవుడు పండుగ సాయన్న

ర్యాలీ అనంతరం నిర్వహించిన మండల ముదిరాజ్ మహాసభలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ: నిజాం పరిపాలనలో పేదలను వెట్టిచాకిరీ చేయిస్తూ, అధిక పన్నులతో అణచివేసే దౌర్జన్యాలపై పండుగ సాయన్న చిన్నతనం నుంచే తిరుగుబాటు చేశారు. రైతుల కష్టాల్లో తోడుగా ఉంటూ దొరల అరాచకాల నుంచి ప్రజలను కాపాడారు. పండుగ రోజుల్లో పేదలకు తిండి, బట్టలు పంచిపెట్టే మహా మనీషి ఆయన. అందుకే ఆయనకు 'పండగ సాయన్న'గా పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు. ముదిరాజులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ, ఎన్నికల సమయంలో పార్టీలకు అతీతంగా ఐక్యత చాటి స్వజాతి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ సమాజానికి న్యాయం జరగాలంటే, ముదిరాజులను బీసీ–డి గ్రూప్ నుంచి బీసీ–ఎ గ్రూప్‌లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం, భావితరాల భవిష్యత్తు కోసం సమాజమంతా ఒక్కటై ముందుకు సాగాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ సర్పంచ్ సుధాకర్, జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, నాయకులు సత్యం, నారాయణ, భాస్కర్, సత్యనారాయణలతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు వివిధగ్రామాల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల వేగం పెంచాలి

● మండలానికి 6 గురు ప్రత్యేక అధికారుల నియామకం
● ఒక్కో అధికారి 4,5 గ్రామలలో ఇందిరమ్మ ఇండ్ల పర్యవేక్షణ
● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మెదక్ జిల్లా మొదటి స్థానంలో నిలవాలి
● జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

అక్టోబర్ 22 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి: జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు స్పీడ్ అప్ కావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ లి అన్నారు. గురువారం కలెక్టర్ ప్రతిమసింగ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ఒక ప్రకటన విడుదలచేస్తూమాట్లాడారు జిల్లాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు స్పీడ్ అప్ కావడానికి మండలానికి ఆరుగురు ప్రత్యేక అధికారులను నియమించినట్లు వివరించారు. ఒక్కో అధికారి నాలుగైదు గ్రామాల్లో జరిగే ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించి, మొదటి ,రెండో విడతలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల లబ్ధిదారులను మోటివేషన్ చేసి నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. రానున్న పది రోజుల్లో మొదలుకాని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలు పెట్టేందుకే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇంటి నిర్మాణం వేగవంతంగా అయ్యేందుకు తీసుకోవలసిన చర్యలను తెలుసుకొని, ఆ దిశగా కృషి చేయాలన్నారు.ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఇళ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని, అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. మండలాల్లో నియామకమైన ప్రత్యేక అధికారులు గ్రామాల్లో మొదటి, రెండో విడతలో ఇండ్లు మొదలు పెట్టని లబ్ధిదారులతోని నేరుగా కలిసి వారి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలాఅవగాహనకల్పించలన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు అతి తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా వివరించాలన్నారు. ఆర్థికంగా స్తోమత లేని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల పై ప్రత్యేక చొరవ చూపి తక్కువలో ఇల్లు పూర్తయ్యేలా సహకరించాలని సూచించారు.

యాసంగి పంటల సాగుపై రైతులకు అవగాహన

● మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి
● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న చైర్మెన్, అధికారులు, రైతులు

తొగుట, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): యాసంగి పంటల సాగు ప్రణాళిక, ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి లభ్యతపై ఎదురయ్యే ఇబ్బందులు, పత్తి మార్కెటింగ్ తదితర అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం తొగుట మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించడం జరిగిందని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించిన వ్యవసాయ, మార్కెటింగ్ అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు యాసంగి పంటల సాగుపై అవగాహన కల్పించామన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగి పంటల సాగుపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ఎల్‌నినో

ప్రభావంతో రాబోయే కాలంలో నీటి లభ్యతకు సంబంధించి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పత్తి రైతులు తమ పంటను మార్కెటింగ్ చేసే సమయంలో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, కనీస మద్దతు ధర, మార్కెట్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పత్తి విక్రయాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటకు గిట్టుబాటు ధర పొందేందుకు అనుసరించాల్సిన విధానాలపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పద్ధతులను పాటిస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఏడీఏ మల్లయ్య, మండల వ్యవసాయ అధికారి మోహన్, సీసీఐ ఇన్‌చార్జి దాసరి సునీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భిక్షపతి, బుచ్చగౌడ్, నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి స్వామి, వివిధ గ్రామాల ఏఈఓలు, నాయకులు మల్లారెడ్డి, మార్కెట్ సిబ్బంది సునీల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన ప్రజాయోధుడు సాయన్న

చిన్నకోదూరు, అక్టోబరు22, (ప్రజాజ్యోతి):– రాబిన్ హుడ్ గా పేరు సంపాదించిన పండుగ సాయన్న ముదిరాజ్ బహుజన సమాజ ప్రజా యోధుడని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడికాయల వెంకటేశం,నాయకులు కీసర పాపయ్యలు అన్నారు. సాయన్న ముదిరాజ్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో ఆయన ఫోటోకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. నాడు భూస్వాములు, పెత్తందారుల విధానాలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పేద ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ప్రజలకు అండగా నిలిచిన ధైర్యశాలి పండుగ సాయన్న అని కొనియాడారు. సంపన్నుల, భూస్వాముల దోపిడీలను ఎదిరించి పేద ప్రజలకు ఆహారాన్ని సహాయంగా అందించిన సాయన్న ప్రజల మధ్యలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ముదిరాజ్ సమాజానికి ఆత్మగౌరవ ప్రతీకగా సాయన్న ముదిరాజ్ నిలిచారని, ఆయన చరిత్రను ఒక వర్గానికే పరిమితం చేయకుండా యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజా చరిత్రలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. యాటయాదయ్య, రేగులదేవయ్య, వంకాయలచెరుకు సంతోష్, పెండ్యాల బాలయ్య, ఇట్టభోయిన బాబు, తుమ్మల తిరుపతి, ఎయ్య రాజయ్య, యాట రాజేష్, రాజు, స్వామి,నగేష్, శ్రీశైలం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

దొరల దోపిడీకి ఎదురొడ్డి
నిలిచిన పోరాట యోధుడు పండుగ సాయన్న

● కొమురవెల్లి మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు ● ముదిరాజ్ కమిటీ ఘన నివాళులు

కొమురవెల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):– దొరల దోపిడీకి, పెత్తందారుల అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచి, అణగారిన ప్రజల పక్షాన పోరాడిన ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలను కొమురవెల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. అధికారం, ఆధిపత్యం కొందరి చేతుల్లోనే ఉన్న కాలంలో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, పేద ప్రజలకు అండగా నిలిచిన ధైర్యశాలి పండుగ సాయన్న అని కమిటీ సభ్యులు కొనియాడారు. ఆకలితో అలమటించే పేదలకు అండగా నిలిచి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, న్యాయం, పేదల సంక్షేమం కోసం ఆయన సాగించిన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. పండుగ సాయన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, ఆయన సేవలను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో కొమురవెల్లి మండల ముదిరాజ్ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై యయంయంసి కమిషనర్‌తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి) : ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి చర్చించారు. నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి పనులపై కమిషనర్‌తో ఎమ్మెల్యే వివరంగా చర్చించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.

తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

సమావేశానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి) : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు,పార్టీ బలోపేతం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశం లో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్ ఆఫ్ కనకదుర్గమ్మ' పోస్టర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) : లంకా వాణి శంకర్, తిలోత్తమ సంయుక్తంగా నిర్మించిన 'రాగా మూవీస్--సన్ ఆఫ్ కనకదుర్గమ్మ' సినిమా పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు, బీజేపీ సూర్యాపేట జిల్లా కార్మిక సెల్ ఇన్‌చార్జి పాలకుర్తి శేషగిరిరావు ఆవిష్కరించి దర్శక నిర్మాతలను అభినందించారు. టైటిల్ రోల్‌లో లయ నటన ఆకట్టుకుంటుందని, ఆమె కెరీర్‌కు ఈ చిత్రం మంచి మలుపు అవుతుందని తెలిపారు. అనురూప్ కటారి, ఆకాంక్ష త్యాగరాజన్ జంటగా, కృష్ణ భగవాన్, వీఎన్ ఆదిత్య, జయలలిత, జబర్దస్త్ అప్పారావు, రైజింగ్ రాజు తదితరులు నటించిన ఈ చిత్రానికి ఎల్.దుర్గా ఫణీధర్ దర్శకత్వం వహించారు. సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

పండుగ సాయన్న ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నర్కుడ ఉప సర్పంచ్ నీరటీ మహేష్ ముదిరాజ్

శంషాబాద్ లో ఘనంగా పండగ సాయన్న జన్మదిన వేడుకలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) పండుగ సాయన్న ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నర్కుడ ఉప సర్పంచ్ నీరటీ మహేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో పండగ సాయన్న 174 వ జయంతి వేడుకలు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని పండుగ సాయన్న చిత్రపటానికి నివాళులర్పించారు.

పండగ సాయన్న సామాన్య ప్రజలు పేదలు బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప వీరుడు పండుగ సాయన్న అన్నారు. ఆయన పోరాటాల స్ఫూర్తిని బావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్, శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హామీలకే పరిమితమా?

కొత్త ఆసరా పింఛన్ల కోసం దివ్యాంగుల నిరీక్షణ!

- దసరాకు కొత్త ఆసరా పింఛన్లు ఇస్తామన్నారు.. ఇప్పటికీ మంజూరు చేయలేదు
- అర్హులైన దివ్యాంగులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి చౌడాపూర్ మండల వికలాంగుల సంఘాల అధ్యక్షురాలు జోగు వెంకటమ్మ

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 22 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దసరా పండుగ సందర్భంగా కొత్త ఆసరా పింఛన్లు మంజూరు చేస్తారని ఆశించిన దివ్యాంగులకు ఇప్పటికీ పింఛన్లు అందకపోవడం బాధాకరమని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ జిల్లా ఉపాధ్యక్షులు యొక్క ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల వికలాంగుల సంఘం అధ్యక్షురాలు కొత్తపల్లి జోగు వెంకటమ్మ, ఉపాధ్యక్షులు మల్కాపూర్ కర్రే వెంకటేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆసరా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అలాగే

1. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వికలాంగులకు 6000 పెన్షన్ వెంటనే పెంచి ఇవ్వాలి.
2. ఇందిరమ్మ ఇల్లు వికలాంగులకు 4% రిజర్వేషన్ ప్రకారం అందేలా ఇవ్వాలి.
3. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా వెంటనే ఏర్పాటు చేయాలి.
4. రాజాధికరంలో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.
5. రాష్ట్రంలో వికలాంగులకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అందించే పెన్షన్తో పాటు పెంచి ఇవ్వాలని అన్నారు. వైద్య ఖర్చులు, మందులు, నిత్యావసరాల కోసం ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులకు పింఛన్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, అర్హులకు పింఛన్లు మంజూరు చేయడంతో పాటు స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని కోరారు.దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని అర్హులందరికీ ఆర్థిక భరోసా కల్పించాలని పోతురాజు సుధీర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య, ఉపాధ్యక్షులు పెంటల చెన్నయ్య, వీరాపూర్ నర్సిలు, కొత్తపల్లి పెంటల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

నివాళులర్పించిన ముదిరాజ్ సంఘం సభ్యులు

బంట్వారం, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి): బంట్వారం మండల కేంద్రంలోనీ తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన ముదిరాజ్ ముద్దుబిడ్డ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం సభ్యులు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు, ఈ సందర్భంగా పలువురు ముదిరాజులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న తెలంగాణ ప్రాంతంలో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చారిత్రక వ్యక్తిగా గుర్తింపు పొందారు. నిజాం పాలనకు పూర్వం

హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొన్న సామాజిక, ఆర్థిక అసమానతల నేపథ్యంలో ఆయన పేరు ప్రజల్లో ప్రాచుర్యం పొందింది. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, అన్యాయాన్ని ఎదిరించిన వ్యక్తిగా జానపద కథనాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు, ముదిరాజ్ సమాజానికి చెందిన పండుగ సాయన్న జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, సమాజంలో సమానత్వం, ఐక్యత, పేదల పట్ల సేవాభావం పెంపొందించుకోవాలని, ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంట్వారం మండలానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన వీరుడు, పేదల పక్షపాతి

పండుగ సాయన్నకు ఘన నివాళులు

ఉప్పల్, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి) : అన్యాయానికి, దోపిడీకి ఎదురొడ్డి పోరాడి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు పండుగ సాయన్న అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.పండుగ సాయన్న జయంతి సందర్భంగా తార్నాక లోని మల్కాజిగిరి మున్సిపల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో (ఎం,ఎం,సి) లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పండుగ సాయన్న అన్యాయాన్ని ఎదిరిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన బహుజన వీరుడని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయ కమని అన్నారు. పండుగ సాయన్న ఆశయాలు, పోరాట పటిమ, సామాజిక న్యాయం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం కృషి చేయడమే పండుగ సాయన్నకు మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై శంషాబాద్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల ఇన్చార్జులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) : పట్టభద్రుల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

రంగారెడ్డి, మహబూబ్నగర్, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నియోజకవర్గ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకమని, పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.

పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత నాయకులు తీసుకోవాలని సూచించారు.

గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో ఇంచార్జ్‌లను నియమించి, బూత్ స్థాయి వరకు పటిష్టంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలో పెడుతోందని, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా పట్టపద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం

- ముఖ్యఅతిథిగా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు
- ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ పారిజాత నరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే ప్రతి పట్టభద్రుడు వెంటనే తన ఓటును నమోదు చేసుకుని, కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కరన్ కోట్ ఎస్సై అన్వేష్ రెడ్డికి ఘన సన్మానం

తాండూరు అక్టోబర్ 22 ప్రజాజ్యోతి : తాండూర్ మండలం కరన్ కోట్ ఎస్సై అన్వేష్ రెడ్డిని ఓగిర్ గ్రామ సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రత లపై స్థానిక ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగిన ఇతర ప్రజలకు ఇబ్బంది కలిగించే ఏ విధమైనటువంటి కార్యకలాపాలు జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు తదితరులున్నారు.

కరణ్ కోట్ ఎస్సైని సన్మానించిన ఐనెల్లి గ్రామస్తులు

ఎస్సైకి శుభాకాంక్షలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రటరీ హరీశ్వర్ రెడ్డి

తాండూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ ఎస్సైగా నూతనంగ బాధ్యతలు చేపట్టిన అన్వేష్ రెడ్డిని ఐనెల్లి గ్రామ సర్పంచ్ బి గోపాల్, కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రటరీ హరీశ్వర్ రెడ్డి పలువురు యువకులు ఎస్సై ని కలిసి సన్మానించారు. అనంతరం ఎస్సై అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతిని ధులు యువకులు శాంతిభద్రతల అంశంపై పోలీస్ లకు సహకరించాలని సూచించారు. ఈ విధమైన ఇబ్బందులు ఎదురైనా శాంతి భద్రతలకు ఇబ్బంది కలగకుండా చట్టాన్ని తన చేతిలోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో పదేపదే సంచరించిన అనుమానా స్పదంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి జనరల్ సెక్రటరీ, ఎం హరీశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బి.గోపాల్, ఉప సర్పంచ్ డి శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు గౌడ్, పలువురు యువకులు ఉన్నారు.

బహుజన వీరుడు, పేదల పక్షపాతి పండుగ సాయన్నకు ఘన నివాళులు

ఉప్పల్, అక్టోబర్ 23, (ప్రజాజ్యోతి) : అన్యాయానికి, దోపిడీకి ఎదురొడ్డి పోరాడి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడు పండుగ సాయన్న అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.పండుగ సాయన్న జయంతి సందర్భంగా తార్నాక లోని మల్కాజిగిరి మున్సిపల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో (ఎం,ఎం,సి) లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పండుగ సాయన్న అన్యాయాన్ని ఎదిరిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన బహుజన వీరుడని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పండుగ సాయన్న ఆశయాలు, పోరాట పటిమ, సామాజిక న్యాయం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం కోసం కృషి చేయడమే పండుగ సాయన్నకు మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డికి దసర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ఉప్పల్, అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి) : దసర పర్వదినాన్ని పురస్కరించుకుని రాజ్యసభ సభ్యుల వేమ్ నరేందర్ రెడ్డి కి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్స రెడ్డి భూపతి రెడ్డిమర్యాద పూర్వకంగా కలిసి దసర శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలందరూ ఆయు రారోగ్యాలు, సుఖ సంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవి తంలో విజ యాలు, శాంతి, సౌభాగ్యాన్ని తీసుకురావాలని కోరుకున్నారు.

ఈదులకంటి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం బెంచీలు, గ్రామ సూచిక బోర్డు అందజేత

ఇల్లంతకుంటఅక్టోబర్22(ప్రజా జ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామ నివాసి ఈదులకంటి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆయన తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి బెంచీలను, ఈదులకంటిపల్లె పేరుతో కూడిన గ్రామ సూచిక బోర్డును అందజేశారు.ఈ సందర్భంగా

మారవేణి రాజు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా బెంచీలు అందించడం, గ్రామ పేరును తెలియజేసే సూచిక బోర్డును ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు .
ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్, వాడే శ్రీనివాస్ రెడ్డి , నరికే స్వామి యాదవ్ , బూసిరెడ్డి బాల్ రెడ్డి, కళ్లెం రామ్ రెడ్డి , సోమిరెడ్డి సుదర్శన్ రెడ్డి , మారవేణి దేవయ్య యాదవ్ అంబటి శ్రీనివాస్ యాదవ్ మారవేణి కృష్ణ యాదవ్ , గజ్జల దేవయ్య, బర్ల సర్వయ్య , బర్ల అనిల్ , గజ్జల శ్రీనివాస్, శ్రీనివాస్, మంద పరుశరాములు , బర్ల పరుశ రాములు, తడకపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి

వేములవాడ,అక్టోబర్,22:ప్రజాజ్యోతి.
వేములవాడలోని పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థా న అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నినాల జయసూర్య గురువారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న న్యాయమూర్తికి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శన

ము అనంతరం ఆలయ మండపంలో ఆలయ డి ఇ ఓ ప్రతాప నవీన్ కుమార్ శేషవస్త్రం కప్పి సత్కరించగా, పి ఆర్ ఓ పెరిక శ్రీనివాస్ స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి ఎఫ్ఏ సీ కుమారి గడ్డం మేఘన , వేములవాడ పట్టణ సిఐ వీర ప్రతాప్ ఆలయ శ్రీమతి ఏ ఈ ఓ జయ కుమారి ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ఆలయ ఉద్యోగులు వేద పండితులు ఉన్నారు.

నామాపూర్‌లో రైతుల రాస్తారోకో.. రైస్ మిల్లర్ల తీరుపై ఆగ్రహం

సిండికేట్‌గా మారి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని ఆరోపణ.. రెండు గంటలకు పైగా రహదారిపై బైఠాయింపు

రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో రైతులు రాస్తారోకో

నిర్వహించారు. రైస్ మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రెండు గంటలకు పైగా ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.

స్తంభించిన వాహనాల రాకపోకలు

రైతుల ఆందోళనతో ఎల్లారెడ్డిపేట–ముస్తాబాద్ ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రహదారిపై ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

రైతులతో చర్చించిన అధికారులు

రాస్తారోకో సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఆందోళనను విరమింపజేసేందుకు అధికారులు ప్రయత్నించారు. ధాన్యానికి సరైన ధర లభించకపోవడంతో తాము నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి రైస్ మిల్లర్ల తీరుపై విచారణ జరిపి, తమకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ.. ఉద్యోగ అవకాశాలు

18 నుంచి 35 ఏళ్ల ఎస్టీ యువతీ యువకుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం.

జగిత్యాల, అక్టోబర్ 22, ప్రజాజ్యోతి.
జిల్లాలోని మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన నిరుద్యోగ ఎస్టీ యువతీ యువకులకు 2026 సంవత్సరానికి సంబంధించి ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ బి. సత్యప్రసాద్ ఐఏఎస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐటీడీఏ) మైదాన ప్రాంతాల విభాగం, ట్రైకార్ (TRICOR) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజన యువతకు ప్రముఖ జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ అందించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

18–35 ఏళ్ల వారికి అవకాశం

జగిత్యాల జిల్లాలోని మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న 18 నుంచి 35 సంవత్సరాల లోపు నిరుద్యోగ ఎస్టీ యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించడంతో పాటు అవసరమైన కోర్సు మెటీరియల్‌ను కూడా అందజేస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటారు.

వివిధ రంగాల్లో శిక్షణ

అప్పారెల్, మేడ్–అప్స్ అండ్ హోమ్ ఫర్నిషింగ్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (AMHSSC), అగ్రికల్చర్ స్కిల్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ASCI), బ్యూటీ అండ్ వెల్‌నెస్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (B&WSSC), టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్ (THSC), అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (AFC) ఇండియా లిమిటెడ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (NI-MSME) వంటి సంస్థల ద్వారా వివిధ రంగాల్లో శిక్షణ అందించనున్నారు.

అవసరమైన ధ్రువపత్రాలు

ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో దరఖాస్తు కోసం సంప్రదించాలి. దరఖాస్తుదారులు మీ సేవ ద్వారా జారీ చేసిన స్థానిక ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, విద్యార్హత ధ్రువపత్రాలు (ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా డిప్లొమా), ఆధార్ కార్డు, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో పాటు అన్ని ధ్రువపత్రాల ఒరిజినల్స్, రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను తీసుకు రావాలి. మరిన్ని వివరాలు, సందేహాల నివృత్తి కోసం అభ్యర్థులు అన్ని పని దినాల్లో జగిత్యాల జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని

ప్రజా వీరుడు పండుగ సాయన్న

కలెక్టరేట్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

జగిత్యాల, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి.
నిజాం నిరంకుశత్వానికి,భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపిన బహుజన వీరుడు ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ 'పండగ సాయన్న' జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలవబడే పండుగ సాయన్న నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు ఆనాడు నిజం ప్రభువుల ధాన్యం కారాగాన్ని కొలగొట్టి వాటిని పేదలకు పంచి పెట్టేవాడు అని అన్నారు. ధనవంతుల నుండి, పెట్టుబడుదారుల వ్యవస్థ నుండి భూస్వాముల నుండి, అణగారిన వర్గాలను అణిచివేతకు గురి కాకుండా వారి పై తిరుగుబాటు

చేశాడన్నారు. తెలంగాణ ప్రాంత వాసిగా మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టిన పండుగ సాయన్న నిజాం పాలన పై అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన చిన్నప్పటి నుండే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం లో బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, కలెక్టరేట్ ఏ ఓ కిషన్, సిబ్బంది , బీసీ సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల బీమా చెక్కుల అందజేత

సారంగాపూర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):
సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలో నిర్వహించిన జనసురక్ష క్యాంపెయిన్‌లో భాగంగా మరణించిన ఇద్దరు లబ్ధిదారుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ బాస మహేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన సిలివేరి లక్ష్మీనారాయణ (40) నెల రోజుల క్రితం పాము కాటుతో మరణించగా, తమ్మ నర్సయ్య (48) రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వీరిద్దరికీ ప్రధానమంత్రి సురక్ష బీమా పథకం ఉండడంతో, సారంగాపూర్ టీజీబీ బ్యాంక్ మేనేజర్ ప్రత్యేక చొరవ తీసుకుని క్లెయిమ్ మంజూరు చేయించారు. మృతుల నామినీలైన సిలివేరి నీరజ, తమ్మ లలితలకు రూ. 2,00,000/- విలువైన చెక్కులను గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ వెంకట్ రెడ్డి, ఫైనాన్సియల్ లిటరసీ అధికారులు మాట్లాడుతూ బ్యాంకులు అందిస్తున్న సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ ప్రీమియంతో లభించే ఇటువంటి బీమా పథకాలు విపత్కర పరిస్థితుల్లో కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్సియల్ లిటరసీ అధికారులు విజయ్ కుమార్, సౌజన్య, పంచాయతీ కార్యదర్శి బేర మహేష్, బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్లు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో వృత్తి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

బ్యూటీ అండ్ వెల్నెస్ రంగంలో నైపుణ్యాలు.. స్వయం ఉపాధికి బాటలు

ముస్తాబాద్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):
విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి, భవిష్యత్తులో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా తీర్చిదిద్దే లక్ష్యంతో నామాపూర్ పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి విద్య ఇంటర్న్‌షిప్ కార్యక్రమం ముస్తాబాద్‌లో విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా బ్యూటీ అండ్ వెల్నెస్ విభాగానికి చెందిన 18 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినులు ముస్తాబాద్‌లోని శ్రావణి బ్యూటీ పార్లర్‌లో అక్టోబర్ 10 నుంచి 23 వరకు శిక్షణ పొందుతున్నారు.

ప్రత్యక్ష అనుభవంతో వృత్తి నైపుణ్యాలు

ప్రస్తుత పోటీ ప్రపంచంలో పుస్తక జ్ఞానంతోపాటు ఆచరణాత్మక పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం, సంభాషణ నైపుణ్యాలు ఎంతో అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ కే. కొండల్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న అంశాలను వాస్తవ పని వాతావరణంలో అన్వయించుకుంటూ అనుభవపూర్వకంగా నేర్చుకునేందుకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.

విద్యార్థినుల పనితీరుపై ప్రశంసలు

శ్రావణి బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు శ్రావణి మాట్లాడుతూ.. ఇంటర్న్‌షిప్‌లో పాల్గొంటున్న విద్యార్థినులు తమకు అప్పగించిన పనులను సమర్థవంతంగా, నాణ్యతతో, సమయపాలన పాటిస్తూ పూర్తి చేస్తున్నారని ప్రశంసించారు. బ్యూటీ అండ్ వెల్నెస్ రంగంలో అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవడంలో విద్యార్థినులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.వృత్తి విద్య ఉపాధ్యాయురాలు భవాని మాట్లాడుతూ..

బ్యూటీ అండ్ వెల్నెస్ రంగంలో ఉన్న ప్రాధాన్యత, ఉపాధి అవకాశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడంతోపాటు వ్యాపార నిర్వహణకు అవసరమైన ప్రాథమిక అంశాలను కూడా వారు నేర్చుకుంటున్నారని వివరించారు.

ఇంటర్న్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి: వీసీ అఖిల్

ఇంటర్న్‌షిప్‌లో తొమ్మిదో రోజు వృత్తి విద్య సమన్వయకర్త అఖిల్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. ఇంటర్న్‌షిప్ అనేది కేవలం శిక్షణ మాత్రమే కాదని, భవిష్యత్తులో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. పుస్తక జ్ఞానంతోపాటు క్షేత్రస్థాయిలో అనుభవం సంపాదించడం ద్వారా వృత్తిపరమైన సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థినులు క్రమశిక్షణ, సమయపాలనకు ప్రాధాన్యమివ్వాలని, పని ప్రదేశంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. శిక్షణ సమయంలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకుంటూ కొత్త విషయాలను ఆసక్తిగా నేర్చుకోవాలని, భవిష్యత్తులో ఉద్యోగాలు పొందడంతోపాటు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

విద్యార్థినులు ఇంటర్న్‌షిప్‌లో నేర్చుకున్న అంశాలను తమ విద్యా, వృత్తి జీవితాల్లో అన్వయించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రిన్సిపాల్ కే. కొండల్ రెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతోపాటు వారిని నైపుణ్యవంతులుగా, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే కళాశాల లక్ష్యమని తెలిపారు.

పేదల పక్షాన పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న

..తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన వీరుడు

..జయంతి వేడుకల్లో నివాళులర్పించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:
పేద ప్రజల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న పోరాట జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
పండుగ సాయన్న జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయన్న పోరాట ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.
నిజాం పాలన కాలంలో ప్రజలను దోపిడీ చేస్తున్న దొరలు,

దేశ్‌ముఖ్‌లు, అధికారులు, సంపన్నులకు వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాడారని కలెక్టర్ తెలిపారు. సంపన్నుల వద్ద ఉన్న ఆస్తులను పేదలకు పంచిపెట్టి నిరుపేదలకు అండగా నిలవడంతో ఆయనకు తెలంగాణ రాబిన్‌హుడ్‌గా గుర్తింపు లభించిందన్నారు. అప్పటి అధికార వ్యవస్థను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారని వివరించారు.
ఆధిపత్య వర్గాల కుట్రల నేపథ్యంలో పండుగ సాయన్న నిజాం ప్రభుత్వ హయాంలో హత్యకు గురయ్యారని పేర్కొన్నారు. ప్రజల కోసం ఆయన సాగించిన పోరాటం, ప్రదర్శించిన ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన వీరోచిత గాథను జానపద గాయకుడు దర్శనం మొగులయ్య 12 మెట్ల కిన్నెరపై ఆలపిస్తూ ప్రజలకు చేరవేస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో డీఎస్పీ డీఓ రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకుంటే రైస్ మిల్లుల ఆస్తులు సీజ్

..డిఫాల్టర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలి

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి:
రైస్ మిల్లుల బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని, రెండు మూడు రోజుల్లోగా బకాయిలు చెల్లించని మిల్లుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి రైస్ మిల్లర్లు,

సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బకాయిలు చెల్లించని డిఫాల్టర్ మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలని, రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బకాయిల వసూళ్లకు ఆటంకం కలగకుండా సంబంధిత మిల్లర్లు, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల లావాదేవీలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఆర్డీఓ గంగయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చిన్నకల్వల సహకార సంఘాన్ని పరిశీలించిన డీసీసీబీ అధికారులు

సుల్తానాబాద్: అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) అసిస్టెంట్ జనరల్ మేనేజర్, అధికారులు, సిబ్బంది చిన్నకల్వల సహకార సంఘాన్ని సందర్శించి, సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాపారాలు, రుణాల పంపిణీని పరిశీలించారు. పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, చిరు వ్యాపారులకు రుణాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, గోదాములు, పెట్రోల్ పంపు నిర్వహణ తీరును సమీక్షించారు.

సంఘం కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ డెవలప్‌మెంట్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు గౌరవెల్లి మురళీధర్ రావు కార్యదర్శి వల్లకొండ రమేష్ సంఘం వివరాలను అధికారులకు వివరించారు. డీసీసీబీ సహకారంతో భవిష్యత్తులో ఫంక్షన్ హాల్ నిర్మాణం, బంగారు రుణాల పంపిణీ ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు గౌరవెల్లి మురళీధర్‌రావు తెలిపారు.

100 పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభం

మున్సిపల్ చైర్పర్సన్ వద్లూరి సరిత

చొప్పదండి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):
చొప్పదండి పట్టణ ప్రజలకు, నియోజకవర్గ ప్రజలందరికీ చొప్పదండిలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి రానున్నదని మున్సిపల్ చైర్ పర్సన్ వద్లూరి సరిత అన్నారు.పేదవాడికి కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే సత్యం సాయశక్తులా కృషి చేసి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఈ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకువస్తున్నారని తెలిపారు.రూ. 37 కోట్ల 50 లక్షల నిధులతో శంకుస్థాపన చేసిన నాటి నుంచి ఇప్పటి వరకు దాదాపు అన్ని పనులు పూర్తయ్యాయనీ పేర్కొన్నారు. కేవలం ఫర్నీచర్ రావాల్సి ఉందని, అది కూడా అతి త్వరలో వస్తుందని చెప్పారు. త్వరలో మంత్రి చేతుల మీదుగా ఈ ఆసుపత్రిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న పనులైన సెంట్రల్ లైటింగ్,రోడ్డు విస్తరణ పనులు మధ్యలోనే ఆగిపోయాయని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ పనులన్నీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. నియోజక వర్గ ప్రజల తరపున, పట్టణ ప్రజల తరపున ఎమ్మెల్యే సత్యం కి, మంత్రి దామోదర రాజనర్సింహ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

15వ బెటాలియన్‌లో ఘనంగా సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

సత్తుపల్లి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి) పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని పురస్కరించుకొని 15వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్, సత్తుపల్లి లో జయంతి వేడుకలను ఘనంగా గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు హాజరై పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి నివాళు లర్పించి, ఆయన ధైర్యసాహసాలను, పోరాట స్ఫూర్తిని, ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ధైర్యం, ఆత్మగౌరవం, ప్రజాసేవ వంటి విలువలను పెంపొందించడంలో పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రజల కోసం పోరాడిన మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా యువతలో సామాజిక స్పృహ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఏ.అంజయ్య , అసిస్టెంట్ కమాండెంట్ బి. వినాయకరావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ పదవి ఖమ్మం జిల్లాకి ఇవ్వాలి

మధిర ప్రజా జ్యోతి మధిర నియోజకవర్గ శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు, ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క అమ్మవారిని దర్శించుకొని, జమ్మి చెట్టు దగ్గర పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ పదవికి ఖమ్మం జిల్లాలోని ఆర్యవైశ్యులకు కేటాయించాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లిపసుమర్తి చంద్రరావు, గౌరవాధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, జిల్లా ఆర్యవైశ్య రాజకీయ విభాగం చైర్మన్ రంగా హనుమంతరావు, మండలాధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తిలిఆయనకు వినతి పత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కాజా చక్రధర్ రావు, ఆలయ కమిటీ అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కుంచం కృష్ణారావు వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాళ్ళా శ్రీనివాసరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

డెత్ క్లెయిమ్ చెక్కును కుటుంబ
సభ్యులకు అందజేసిన రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి రాజుపాలెం సొసైటీ పరిధిలో సికెసి రుణం పొందిన స్వర్ణ వెంకట నరసింహారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, నిబంధనల ప్రకారం మంజూరైన డెత్ క్లెయిమ్ మొత్తాన్ని గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎర్రుపాలెంలోని డిసిసిబి బ్యాంకులో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డెత్ క్లెయిమ్‌ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట లభించేలా డెత్ క్లెయిమ్ అందించడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు ఉద్యోగులు, రాజుపాలెం సొసైటీ సిఈఓ, సొసైటీ డైరెక్టర్ బూసిపల్లి వెంకటరెడ్డి ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు లికర్నాటి సుధాకర్ రెడ్డి స్వర్ణ వెంకట నరసింహారావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

★ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

★ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి

★ ఖమ్మం ఎంపీబిబి ఎమ్మెల్సీ అభ్యర్థులను సన్మానించిన కొద్వాల

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి ఎం.ఎల్.సి. ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం లో ఎం.ఎల్.సి ఎన్నికల సమయాత్త సమావేశం ఏర్పాటుచేశారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 75 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎం.ఎల్.సి ఎన్నికలకు గాను కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్ల నమోదులో చురుగ్గా పాల్గొనాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇండ్లలో పండుగ వాతావరణం

★ లబ్ధిదారుల్లో ఆనందం ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి అక్టోబర్22(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసుకోవటంతో, మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ద్వారకాపురి కాలనీలో బూరుగు లలిత ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహప్రవేశం కొరకు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను గురువారం ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ఆమె నూతన ఇంటిని ప్రారంభోత్సవం చేసి, లబ్ధిదారులకు నూతన వస్త్రాలను, సీఎం రేవంత్ రెడ్డి ఫ్రేమ్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదోడి సొంత ఇంటి కల నెరవేరేది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలు చేస్తుంటే లబ్ధిదారుల్లో చెప్పలేని ఆనందం కనబడుతుందని వ్యక్తం చేశారు. ఈ విధంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రజలందరూ తరఫున ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం ద్వారకాపురి కాలనీలో ఇటీవల హార్ట్ స్టంట్ వేయించుకున్న లక్ష్మణ చారిని పరామర్శించి, ఆరోగ్య స్థితి గతులను తెలుసుకొని, జాగ్రత్తగా ఉండాలని ,వైద్య సూచనలు అందజేశారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, దామెర రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



పాల్వంచలో ఘనంగా స్వేరోస్ డే వేడుకలు

కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) అక్షరం.. ఆరోగ్యం.. ఆర్థికం.. అనే నినాదంతో డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆలోచనల మేరకు 2012లో స్వేరోస్ నెట్‌వర్క్ ఏర్పాటు కాగా గురుకుల పితామహు లు ఎస్.ఆర్. శంకరన్ జయంతిని పురస్కరించుకుని స్వేరోస్ డే వేడుకలను గురువారం పాల్వంచలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పట్టణంలోని "సి" కాలనీ గేటు ఎదురుగా స్వేరోస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు, ఎస్.ఆర్. శంకరన్ భారతదేశంలో పేదలు, దళితులు, ఆదివాసీలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ఐఏఎస్ అధికారి అని, సామాజిక సేవకుడని కొనియాడారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని విశ్వసించిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో స్వేరోస్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన దళిత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక పాఠశాలలు, వసతి గృహాల అభివృద్ధికి ఎస్.ఆర్. శంకరన్ విశేష కృషి చేశారని గుర్తుచేశారు.డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్వేరోస్ నెట్‌వర్క్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొర్దించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు, విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించేలా సైనిక్, స్పోర్ట్స్, కంప్యూటర్, లా, ఫార్మసీ వంటి విద్యా విభాగాల్లో అవకాశాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.స్వేరోస్ ఆశయాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని, యువతలో నూతన ఆలోచనలను పెంపొందించాలని, విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరోస్ నాయకులు ఐ. కుమార్, కొత్తపల్లి శ్రీను, యువ న్యాయవాది రోహిత్ కుమార్, జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ జిల్లా అధ్యక్షుడు రవీందర్, సీనియర్ నాయకులు రవికిరణ్, శేషు, జిల్లా కమిటీ సభ్యులు కిషోర్, నాగరాజు, సుభాని, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ ఆత్మహత్య ఘటనపై
జిల్లా ఎస్పీని కలిసిన పద్మశాలి సంఘ నాయకులు

★ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం

★ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) భద్రాచలంలోని గోదావరి లాడ్జిలో హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ బలవన్మరణానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పద్మశాలి సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ కుమార్తె తన తండ్రి మృతికి కారణమైన పరిస్థితులపై విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాలని కన్నీటిపర్యంతమవుతూ కోరారు. పద్మశాలి సంఘం నాయకులు సైతం నిష్పక్షపాత విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు, వినతి పత్రానికి స్పందించిన ఎస్పి రోహిత్ రాజు మాట్లాడుతూ హెచ్.పీ గ్యాస్ మేనేజర్ లక్ష్మీనారాయణ ఆత్మహత్య కేసును క్షుణ్ణంగా విచారించి వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తామని తెలిపారు. ఎంతటి ఒత్తిళ్లు వచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, బాధ్యులుగా తేలిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వై. సాంబశివరావు, గుండు రవికుమార్, వేములు ప్రసాద్, బాబు, వేముల సతీష్, వేముల మధుకర్, ఇమంది ఉదయ్ కుమార్, పుట్టా శంకరయ్య, తోటకూర శ్రీనివాసరావు, పిండిపోలు కన్నయ్య, దోమల కిషోర్, బొమ్మ రామకిషోర్, దోమల ప్రవీణ్, పెగడ శంకర్, ఆడెపు నాగరాజు, రాగిణి వెంకటేశ్వర్లు, వేల శివ, వేల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యమునకు
చేయూత ఇచ్చిన ఎమ్మెల్యే

కారేపల్లి, అక్టోబర్ 22, ప్రజా జ్యోతి: చిన్నారి వైద్యం కొరకు ఎల్ఓసి మంజూరి ఇప్పించి మానవత్వం చాటుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.సింగరేణి మండల కేంద్రం కారేపల్లి గ్రామానికి చెందిన చింతల సందీప్ కూతురు చింతల విశిక వెన్నెల శ్రీ పుట్టుక నుండే వినికిడి లోపం తో జన్మించింది. ఆ పాప వైద్యం కొరకు తల్లితండ్రులు ఆసుపత్రుల చుట్టూ తిరిగి స్థోమత కు మించి వైద్యం చేయించిన ఇంక మెరుగైన శస్త్ర చికిత్స (కాక్లియర్ ఇంప్లాంట్) కు అవసరమైన ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు లేక వారికి ఆర్థిక సోమత లేని పేద కుటుంబమని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయకుడిని సంప్రదించగా గురువారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో (2000000/- ఇరవై లక్షలు) ఎల్ వో సి లేఖను వైరా క్యాంపు కార్యాలయం లో అందజేసారు. శస్త్ర చికిత్స అనంతరం పాపను జాగ్రత్త గా చూసుకోవాలని తల్లిదండ్రులు కు సూచించారు, ఇంతటి సహాయం చేసిన ఎమ్మెల్యేకు కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

★ కలెక్టరేట్ పరిపాలనాధికారి అనంత రామకృష్ణ

కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో గురువారం పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలనాధికారి అనంత రామకృష్ణ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పండుగ సాయన్న జీవిత విశేషాలను, ఆయన ప్రజాసేవను, పోరాట స్ఫూర్తిని కొనియాడారు, ఈ సందర్భంగా అనంత రామకృష్ణ మాట్లాడుతూ పండుగ సాయన్న జీవితం, ఆయన పోరాట పటిమ, పేద ప్రజల పట్ల చూపిన ఆదరణ భావితరాలకు ఆదర్శప్రాయమని అన్నారు, సమాజంలో అణగారిన వర్గాలు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, అణచివేతలకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన వ్యక్తిగా పండుగ సాయన్నకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు . ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, వారి సంక్షేమం కోసం తన శక్తిని, సామర్థ్యాన్ని వినియోగించిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. మహబూబ్‌నగర్ సమీపంలోని నవాబ్‌పేట మండలం మేరుగోనిపల్లె గ్రామానికి చెందిన పండుగ సాయన్న చిన్ననాటి నుంచే గ్రామీణ క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచేవారని తెలిపారు. సుమారు 20 కిలోల గుండును ఒక చేత్తో అవలీలగా ఎత్తడంతో పాటు, ఎద్దుల బండిని సైతం ఒక చేత్తో ఎత్తి విసిరే అసాధారణ శారీరక సామర్థ్యం ఆయనకు ఉండేదని వివరించారు. శారీరక బలం, ధైర్యసాహసాలతో పాటు ప్రజల పట్ల సేవాభావం ఆయనలో ప్రత్యేకంగా ఉండేవని తెలిపారు . ఆ కాలంలో పేద ప్రజలు ఆకలి, పేదరికం, సామాజిక అణచివేతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో పండుగ సాయన్న వారికి అండగా నిలిచారని తెలిపారు. ఆకలితో అలమటించే ప్రజలకు ఆహారం అందించేందుకు సంపన్నుల ఇళ్లలోని ధాన్యపు గోదాముల నుంచి ధాన్యాన్ని తీసుకువచ్చి పేదలకు పంచిపెట్టేవారని తెలిపారు . ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, దొరల ఆధిపత్యం, అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని వివరించారు. ఇందుకోసం తనకంటూ ఒక దళాన్ని ఏర్పాటు చేసుకుని, ఆయుధాలను సమకూర్చుకుని ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం, సేవాభావం వంటి విలువలను పెంపొందించుకోవడానికి పండుగ సాయన్న జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమాజంలోని పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని విజయలక్ష్మి, బీసీ కమ్యూనిటీ సంఘ నాయకులు సాప్పరి క్రాంతి, బండారి సాగర్, అక్కల మధు, అక్కల సీతారామయ్య, కె. పైడయ్య, ఊదర వెంకటస్వామి, శ్రీనివాస్, ఎ. రాంబాబు, పి. వినయ్, కె. సమ్మయ్య, ఎన్. యాకయ్య, ఎ. సోమయ్య, హారిక, ఉషారాణి, జి. సంధ్యారాణి, ముదరుకోళ్ళ కిషోర్ తదితరులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో ఘనంగా అన్నాభిషేకం

★ దూని పూజ, అఖండ దీపారాధన

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) పాల్వంచలోని షిరిడీ సాయిబాబా మందిరంలో సాయిబాబా విగ్రహం వద్ద గురువారం విశేష అన్నాభిషేకం కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దుని పూజ, అఖండ దీపారాధన, ఉద్వాసన పూజలు, మహా అన్నదాన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను దొంతర బోయిన అశోక్ లక్ష్మి దంపతులు, సాయిబాబా మందిర కమిటీ సభ్యులు సంయుక్తంగా నిర్వహించారు. సాయిబాబా మందిర అర్చకులు రోహిత్ శర్మ వేద మంత్రాలతో పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మైసమ్మ తల్లి ఆలయంలో ఘనంగా
శరన్నవరాత్రి మహోత్సవ ముగింపు వేడుకలు

★ వేడుకల్లో పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి

కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి) పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయంలో గత 10 రోజులుగా జరిగిన శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకల్లో డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా తీసి విజేతలను ప్రకటించి, అభినందించారు వేడుకలు నిర్వహించిన దేవాలయం పూజారులను, కమిటీ సభ్యులను, మహిళలను, యువకులను, నిర్వాహకులనులి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గతంలో లేని విధంగా ఈసారి వేడుకలు ఘనంగా జరిగాయని అన్నారు. భారీగా కార్యక్రమాలు నిర్వహించిన కమిటీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు ,ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అగ్నిమాపకాధికారి క్రాంతి, కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కొసూరి కిరణ్‌కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, వెలివెంటి సుబ్రహ్మణ్యం, అగ్నిమండలం భాస్కర్, తన్నీరు మణికంఠ, పాశం నాసరయ్య, బర్ల పాపారావు, దండు మణి, తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో ఘనంగా
కొమరం భీమ్ జయంతి వేడుకలు

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి) కొమరం భీమ్ 125 వ జయంతి వేడుకలు గురువారం పాల్వంచలో ఘనంగా నిర్వహించారు, పాల్వంచ లోని కొమరం భీమ్ కార్యాలయం నందు కొమరం భీమ్ విగ్రహానికి పలువురు ఆదివాసి సంఘ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేయ్యలని, ఆదివాసీల హక్కులు చట్టాలను సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలని ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలని, ఆదివాసి యువత యువకులు చదువుల్లో, ముందుకు సాగాలని రాజకీయ, ఆర్థిక, వ్యాపార , ఉద్యోగ రంగంలో అభివృద్ధి చెందాలని అన్నారు, రాబోయే భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తూ భవిష్యత్తు తరాలకు భరోసా ఇవ్వాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘ నాయకులు, సోయం సత్యనారాయణ, జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, ఎంపీపీ మాజీ వర్స నారాయణ, తెల్ల ముత్తయి దొర, పాయం రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు

క్యూవీఎస్ఈ యాప్‌తో పెట్టుబడి మోసాలు!

అధిక లాభాల ఆశతో మోసపోవద్దు

ప్రజలకు వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత హెచ్చరిక

హన్మకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి): ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. క్యూవీఎస్ఈ (క్వాంటమ్ వెస్ట్ స్టాక్ ఎక్స్ఛేంజ్) యాప్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడి

మోసాలు జరుగుతున్నట్లు కేంద్ర, రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగాలు హెచ్చరించాయని తెలిపారు. ఈ తరహా మోసాలకు సంబంధించి తెలంగాణలో ఇప్పటికే 56 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్లు క్యూవీఎస్ఈ యాప్ ఏపీకే ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలని బాధితులను ప్రేరేపిస్తున్నారని కమిషనర్ తెలిపారు. అనంతరం బినాన్స్ ఎక్స్ఛేంజ్ ద్వారా భారతీయ రూపాయలను క్రిప్టోకరెన్సీగా మార్చి పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారని పేర్కొన్నారు. కనీసం 500 యూఎస్‌డీటీ (సుమారు రూ.54 వేలు) పెట్టుబడి పెడితే ఒక శాతం లాభం వస్తుందని ఆశ చూపుతున్నారని వివరించారు. ఇతరులను యాప్‌లో చేర్పిస్తే మొదటి స్థాయి రిఫరల్‌కు 50 యూఎస్‌డీటీ, రెండో స్థాయి రిఫరల్‌కు 25 యూఎస్‌డీటీ చెల్లిస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. అధిక లాభాలు, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుందనే ఆన్‌లైన్ పెట్టుబడి పథకాలను నమ్మవద్దని కమిషనర్ సూచించారు. తెలియని వ్యక్తులు పంపే ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని, ధ్రువీకరించని యాప్‌లు, ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో పెట్టుబడులు పెట్టవద్దని స్పష్టం చేశారు. క్రిప్టోకరెన్సీ రూపంలో డబ్బు బదిలీ చేయాలని కోరితే అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. ఇతరులను చేర్పిస్తే అదనపు ఆదాయం వస్తుందనే పథకాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.కష్టపడి సంపాదించిన డబ్బును అత్యాశతో కోల్పోవద్దని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cyber-crime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎన్. శ్వేత సూచించారు. సత్వర ఫిర్యాదుతో ఆర్థిక నష్టాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం

103 యూనిట్ల రక్తసేకరణ

డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ముఖ్య అతిథిగా ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ కుమార్

పరకాల, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారాన్ని పురస్కరించుకుని పరకాల డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో గురువారం

రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో మొత్తం 103 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ స్పెషల్ బ్రాంచ్–2 జానీ నరసింహులు, పరకాల ఏసీపీ సతీష్ బాబు, పరకాల ఎస్‌హెచ్ఓ ప్రవీణ్ కుమార్, ఆత్మకూరు ఎస్‌హెచ్ఓ బాబూలాల్, శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డితో పాటు పరకాల డివిజన్‌కు చెందిన ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడేందుకు పోలీసు శాఖ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

ఎల్బీ నగర్ ఏసీపీ రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంఆర్పీఎస్ నాయకులు

ఎల్బీనగర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) ఎల్బీ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రవీందర్ రెడ్డిని ఎంఆర్పీఎస్ , ఎంఎస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ

సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డితో నాయకులు సమావేశమై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ ఎల్బీ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పీ ఎల్బీ నగర్ కో–ఇన్‌చార్జి మల్లే పోగు రాజు మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు గోవిందు హేమంత్ గుప్తా, అనంత సురేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు అనంత నర్సింహా మాదిగ పాల్గొన్నారు.

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎల్‌బీ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశంకి ఎంఆర్పీఎస్ నాయకుల శుభాకాంక్షలు

ఎల్బీనగర్ అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) ఎల్‌బీ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశంని ఎంఆర్పీఎస్ , ఎంఎస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ వెంకటేశంకి

పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ ఎల్‌బీ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పీ ఎల్‌బీ నగర్ కో–ఇన్‌చార్జి మల్లే పోగు రాజు మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు గోవిందు, హేమంత్ గుప్తా, అనంత సురేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు అనంత నర్సింహా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు

క్వింటాల్‌కు రూ.9,260 వర కు ధర

జిల్లాలో 33 జిన్నింగ్ మిల్లు లు, 18 కొనుగోలు కేంద్రాలు

తేమ శాతం విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకో వాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా కొనుగో లు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా

కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతు లు నాణ్యమైన పత్తిని మా ర్కెట్‌కు తీసుకువచ్చి మద్ద తు ధరతో పాటు మెరుగైన ధర పొందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన పత్తి కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పత్తి తేమ శాతం పరీక్ష, తూకం ప్రక్రియను పరిశీలించి రైతులకు అందుతున్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 33 జిన్నింగ్ మిల్లులు, 18 ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,669 కాగా, జిల్లాలో ప్రైవేటు వ్యాపారులు ప్రస్తుతం రూ.9,260 వరకు ధర చెల్లిస్తూ పత్తిని కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోనే ఆదిలాబాద్‌లో అత్యధిక ధర లభించడం రైతులకు ప్రయోజనకరమైన విషయమన్నారు. పత్తిలో తేమ శాతం అధికంగా ఉండకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పత్తిని పూర్తిగా ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకురావడం ద్వారా నాణ్యతను కాపాడుకోవడంతో పాటు మెరుగైన ధర పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. సీసీఐ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో తేమ శాతం పరీక్షించే యంత్రాల వినియోగంపై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించినట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ

శాతాన్ని యంత్రాల ద్వారా పారదర్శకంగా పరీక్షించి, నిబంధనల ప్రకారం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం మార్కెట్‌యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు వేచి ఉండే సమయం తగ్గేలా తూకం, తేమ పరీక్ష, కొనుగోలు తదితర ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుల కోసం 'రూపాయికే భోజనం' పథకం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతు ప్రతినిధులతో స్థానిక పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేసి కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రానున్న రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని పంట వ్యర్థాలను కాల్చవద్దని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు దెబ్బతినడంతో పాటు భూసారం, నేలలో తేమ తగ్గే అవకాశం ఉందన్నారు. పంట అవశేషాలను భూమిలోనే కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే పంట వ్యర్థాలను పశుగ్రాసంగా ఉపయోగించుకోవడం ద్వారా పశువులకు మేత కొరతను నివారించవచ్చన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఆదిలాబాద్‌లో పత్తికి క్వింటాల్‌కు రూ.9,260 వరకు ధర లభించడం రైతులకు శుభపరిణామమన్నారు. జమ్మికుంటలో రూ.9,250, వరంగల్‌లో రూ.9,110 ధరలు నమోదయ్యాయని తెలిపారు. పత్తి వాహనాలు రాంపూర్, బైపాస్ మార్గం మీదుగా మార్కెట్‌యార్డుకు చేరుకోవాలని, తూకం పూర్తయిన వెంటనే పట్టీ తీసుకోవాలని రైతులకు సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, పత్తికి రూ.9,260 వరకు ధర లభించడం రైతులకు సంతోషకరమైన విషయమన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకుని పంటలను కాపాడుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, జిల్ల త మార్కెటింగ్ అధికారి గజానన్, డీఎస్పీ జీవన్‌రెడ్డి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు,మ రైతు సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధి కా రులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ కాంగ్రెస్ కు భిగ్ షాక్

మాజీ డిసిసి అధ్యక్షుడు భా ర్గవ దేశ్ పాండే బి ఆర్ ఎస్ పార్టీలో చేరేందుకు రంగం సి ద్ధం

ముహూర్తం ఫిక్స్....?

ఈ నెల 30న భారీ కార్యకర్త లతో బిఆర్ఎస్ లో చేరిక..?

కేటీఆర్ లేదా హరీష్ రావు ల సమక్షంలో చేరేందుకు ఏ ర్పాట్లు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి): వర్గ విభేదాలతో సతమత మవుతున్న ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కి మరో భిగ్ షాక్ తగల నుంది. ఉమ్మడి ఆదిలాబా ద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలతో అనుకున్నంత పట్టు సాదించలేక పోతుం ది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల నుంచి మంచి ప ట్టును సాధించడానికి అనేక ప్రయత్నాలు చేస్తోంది. అ యినప్పటికీ వర్గ విభేదాల తో పట్టును సాధించలేక పో తుంది. వర్గ విభేదాల వల్ల పార్టీ పట్టు పక్కన పెడితే మరింత కుంగి పోతుంది. అధిష్టానం పట్ల విసుగులో ఉన్న అనేక మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇ తర మార్గాలను ఎంచుకుంటున్నారు. పక్కదారి పట్టేం దుకు సిద్ధమవుతున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి అ నేక మంది జై కొట్టే బదులు ఆ పార్టీ నుంచి బయటకు వె ళ్లే ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిని చేప ట్టినప్పటి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మంచి పట్టుసాధిస్తుం దని ఊహిస్తూవచ్చారు. ఆ ఊహాగానాలు, ఆ ఊహిం చిన విధానాలు తలకిందు లవు తున్నాయి. అధికారం లో ఉండడంతో పార్టీ మరిం త పటిష్టమవుతుం దని సీని యర్ నేతలు భావించారు. ఈ తరుణంలో పట్టు సాధిం చడం దేవుడెరుగు కానీ మ రింత అట్టడుగుకు వెళు తుంది. పార్టీ అధిష్టానం ప ట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ అనేకమంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఇ తర పార్టీల వైపు మొగ్గుచూపుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో మిశ్రమ ఫ లితాలు వస్తాయని భావిం చినప్పటికీ ఆ ఫలితాలు సంతృప్తిని ఇవ్వలేకపోయా యి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేవలం పశ్చిమము న ఒకటి, తూర్పున మూడు సీట్లు మాత్రమే సాధించగలి గింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కేవలం నాలుగు అ సెంబ్లీ స్థానాలు మాత్రమే ద క్కించుకుంది. ఏ మాత్రం ప ట్టులేని భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక పార్లమెంట్ స్థానంతో పాటు నాలుగు అసెం బ్లీ స్థానాలను కైవసం చేసు కుంది. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలో మ రింత పట్టు సాధించడానికి అనేక ప్రయత్నాలు జరుపు తోంది. అయినప్పటికీ ఆ పా ర్టీ అంతగా పట్టు సాధించలే కపోతోంది.

ఉమ్మడి అదిలా బాద్ జిల్లాలో వర్గ విభేదాల వల్ల ఆ పార్టీ అనుకున్న స్థా యికి ఎదగలేక పోతుంది. గ త అసెంబ్లీ ఎన్నికల్లో తమ కు టికెట్టు ఇవ్వలేదని కొంద రు సీనియర్ నాయకులు పార్టీకి ఎదురు తిరిగి రెబల్స్ గా రంగంలోకి దిగారు. ఈ రెబల్సే పార్టీని దెబ్బతీశారని భావించిన అధిష్టానం వారి ని పార్టీ నుంచి సస్పెండ్ చే సింది. అయినప్పటికీ కొంద రు ఆ పార్టీని నమ్ముకుని ఏ పార్టీలో చేరకుండా ఉండిపో యారు. ఆదిలాబాద్ కు చెం దిన సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చై ర్మన్, దివంగత మాజీ మం త్రి రామ చంద్రారెడ్డి సన్నిహి తుడు సంజీవరెడ్డి,మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి గం డ్రత్ సుజాత, మాజీ డి సిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ లు పార్టీనంచి సస్పెండ్ అయిన ప్పటికీ ఆ పార్టీకి పై నమ్మకం తో ఏ పార్టీలో చేరకుండా మౌనంగా ఉండిపోయారు. పార్టీ సస్పెండ్ చేసినప్పటికీ వారు కాంగ్రెస్ పార్టీ వైపే మొ గ్గు చూపుతూ వచ్చారు. చి వరికి గత సర్పంచ్ లఎ న్నిక ల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిని తిరిగి పా ర్టీలోకి చేర్చుకుంది. అయిన ప్పటికీ వర్గ విభేదాలు చాప కింద నీరులా మరింత పెరు గుతూ వచ్చాయి కానీ ఏ మాత్రం తగ్గలేదు. ఇటీవల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో జరిగిన రెండు, మూడు కార్యక్రమాలలో ఆ పార్టీ నే తల వర్గ విభేదాలు రచ్చకె క్కాయి. బాహాబాయికి దిగారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆదిలాబాద్ అసెం బ్లీ నియోజకవర్గం నుంచి రె బల్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన సీనియర్ నాయకుడు మాజీ డిసిసి అధ్యక్షుడు భా ర్గవ్ దేశ్ పాండే ను సైతం పార్టీ అ ధిష్టానం సస్పెండ్ చేసింది. భార్గవ దేశ్ పాండే గతంలో పలుసార్లు ఆదిలా బాద్ అ సెంబ్లీ నియోజకవ ర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. గత 23 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు టికెట్టు దక్కక పోవడం వల్ల ఆయ న రెబల్ అభ్యర్థిగా రంగం లోకి దిగారు. పార్టీ అధిష్టా నం హెచ్చరికలు జారీ చేసి నా, బుజ్జగించినప్పటికీ ఖా తరు చేయకుండా ఆయన ఎన్నికల బరిలోనే ఉండిపో యారు. చివరికి ఓటమి పా లైన ప్పటికీ ఆయన కాంగ్రెస్ పార్టీకి దూరంగానే ఉంటూ వచ్చారు. ఆయనతోపాటు సస్పెండ్ అయిన మరి కొంత మంది సీనియర్ నాయకుల ను మాత్రం పార్టీ అధిష్టానం తిరిగి పార్టీలో కి చేర్చుకున్న ప్పటికీ భార్గవ్ దేశ్పాండేని మాత్రం పార్టీలో కి తీసుకోలేకపోయింది. ఆయన కాంగ్రె స్ పార్టీలో చేరేందుకు అం తగా ఇష్టపడ లేక పోయా రు. పార్టీ అధిష్టానం నేతలు పలువురు బుజ్జగించి నప్ప టికీ ఆయన ఏమాత్రం ముం దుకు రాలేదు.చివరికి బిఆర్ ఎస్ తీర్థం పుచ్చు కోవడాని కి సిద్ధమయ్యారు. అదిలా బాద్ జిల్లా అధ్యక్షుడు, మా జీ మంత్రి జోగు రామన్నతో మంతనాలు జరిపి బి ఆర్ ఎస్ పార్టీలో చేరడా నికి సిద్ధ మయ్యారు. ఇటీవల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కూడా కలిసినట్లు తెలు స్తోంది. ఆదిలాబాద్ లో భా రీ బహిరంగ సభ ఏర్పాటు చేసి తన బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఏర్పాట్లు చురు కుగా జరుపుతున్నట్లు తెలు స్తోంది. ఈ నెల 30న ము హూర్తం ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం. ఆదిలాబాద్ లో దాదాపు 3,000 మంది తో భారీ బహిరంగ సభ ని ర్వహించి అందరి సమక్షం లో బిఆర్ఎస్ తీర్థం పుచ్చు కోవడానికి ఏర్పాట్లు చేస్తు న్నట్లు తెలుస్తుంది. ఆదిలా బాద్ లో జరిగే భారీ బహి రంగ సభకు తెలంగాణ రా ష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షు డు కేటీఆర్, లేదా ప్రముఖ నేత హరీష్ రావు సమక్షం లో భార్గవదేశ్ పాండే బి ఆర్ ఎస్ పార్టీలో చేరేందుకు సిద్ద మైనట్లు తెలుస్తోంది.

టిబెట్‌ను వణికించిన భూకంపాలు

మొదటిపేజీ తరువాయి..

పాండిన్‌కు సుమారు 489 కిలోమీటర్ల ఉత్తర–వాయువ్య దిశలో టిబెట్‌లో 7.0 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంపం సముద్ర మట్టానికి 173 కిలోమీటర్ల లోతులో సంభవించిందని చీజా తెలిపింది. అయితే అది సంభించిన కాసేపటికే రాత్రి సుమారు 8.42 గంటలకు, అరుణాచల్ ప్రదేశ్‌లోని బసర్‌కు ఉత్తర–వాయువ్యంగా 323 కిలోమీటర్ల దూరంలో 5.0 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ భూకంపం సముద్ర మట్టానికి 15 కిలోమీటర్ల లోతులో సంభవించినట్లు చీజా డేటా వెల్లడించింది. అయితే ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టంపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటనణు రాలేదు.

డిండికి నీటి తరలింపు ఆపండి

మొదటిపేజీ తరువాయి..

ఉన్న వనరుల నుంచి నీటిని మళ్లిస్తే పాలమూరు ఆయకట్టుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు వివరించారు. కావున, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే అంశాన్ని పరిశీలించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు నేతలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను, అభిప్రాయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సావధానంగా ఆలకించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించి, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తమ ప్రాంత ప్రయోజనాలను కాపాడాలన్న విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ ప్రయోజనాలకు అన్యాయం చేయరనే నమ్మకం తమకు ఉందని జూపల్లి అన్నారు. పాలమూరు ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ త్వరలో పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు చెప్పారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ సన్నద్ధం

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు 6 జిల్లాల్లోని నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జ్‌లను ప్రకటించారు. ఖమ్మం--వరంగల్--నల్గొండ,మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నియోజకవర్గాల వారీగా సంబంధిత నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లే బాధ్యతలను కేటీఆర్ ఇన్‌చార్జ్‌లకు అప్పగించారు.

సౌదీలో మళ్లీ డ్రోన్ దాడులు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్న షాయ్‌బా ఆయిల్ ఫీల్డ్‌పైకి దూసుకొచ్చిన ఓ డ్రోన్‌ను భద్రతా దళాలు గాల్లోనే అడ్డుకుని కూల్చివేశాయి. అయితే, దాని శకలాలు కింద పడటంతో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులు నేపాల్, ఫిలిప్పీన్స్ దేశాలకు చెందినవారిగా గుర్తించారు. గాయపడినవారిలో పాకిస్థాన్, భారత్‌కు చెందినవారు ఉన్నారు. మరోవైపు కింగ్ ఫహద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన దాడిలో ఓ సౌదీ పౌరుడు ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. సౌదీ అరేబియాలోని దమ్మాంలో ఉన్న కింగ్ ఫహద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై అక్టోబర్ 21, బుధవారం సాయంత్రం దాడి జరిగినట్లు జనరల్ అథారిటీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (జీఏసీఏ) వెల్లడించింది. ఈ మేరకు జీఏసీఏ 'ఎక్స్' వేదికగా ప్రకటన విడుదల చేసింది. ఈ దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయని తెలిపింది. గాయపడినవారికి స్వల్ప గాయాల నుంచి తీవ్రమైన గాయాల వరకు ఉన్నట్లు పేర్కొంది. వారందరినీ తక్షణ వైద్య చికిత్స కోసం ఆసుపత్రులకు తరలించినట్లు వివరించింది. దాడి కారణంగా విమానాశ్రయంలో ఆస్తి నష్టం కూడా జరిగినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. నష్టం ఎంత మేరకు జరిగిందన్న అంశంపై అధికారులు అంచనా వేస్తున్నారని పేర్కొంది. ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. మరోవైపు, సౌదీ అరేబియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలని భారత రాయబార కార్యాలయం సూచించింది. స్థానికంగా విధిస్తున్న కర్ఫ్యూలు, భద్రతాపరమైన ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. నిరసనలు జరిగే ప్రాంతాలు, పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడే ప్రదేశాలకు దూరంగా ఉండాలని తెలిపింది. స్థానిక అధికారులు జారీ చేసే సూచనలు, భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొంది.

కశ్మీర్ ముమ్మాటికీ భారతదేశానిదే

మొదటిపేజీ తరువాయి..

సమయంలో ఆ ప్రాంతంలో ఉగ్రవాదం కొనసాగుతుండటంపైనా తీర్మానంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబర్ 26న జరగనున్న జమ్మూకశ్మీర్ విలీన దినోత్సవానికి ముందు ఈ తీర్మానం యూకే పార్లమెంట్ ముందుకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. జమ్మూకశ్మీర్ యాక్సెషన్ డే పేరుతో ప్రవేశపెట్టిన ఈ తీర్మానం– 1947 అక్టోబర్ 26న అప్పటి జమ్మూకశ్మీర్ పాలకుడు మహారాజా హరి సింగ్ విలీన పత్రంపై (ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్) సంతకం చేసిన తేదీ ప్రాముఖ్యతను గుర్తుచేసింది. ఆ సంతకం ద్వారానే జమ్మూకశ్మీర్ భారత సమాఖ్యలో విలీనమైన సందర్భాన్ని ఈ ఎర్లీ డే మోషన్ ప్రత్యేకంగా ప్రస్తావించింది. విలీన దినోత్సవం వేళ అక్కడి ప్రజలకు కూడా ఈ రోజు చాలా ముఖ్యమైనదని తీర్మానంలో పేర్కొంది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు, చర్యల కారణంగా ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన పౌరుల పట్ల ఈ తీర్మానంలో ఎంపీలు సానుభూతి వ్యక్తం చేశారు. పాక ఆక్రమిత కశ్మీర్ ప్రాంతాల్లో జరిగిన ఘటనల్ని కూడా ప్రస్తావించారు. ఇలాంటి ఉగ్ర దాడుల వల్ల పౌరులతో పాటు భద్రతా సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇంకా కశ్మీరీ పండిట్లే లక్ష్యంగా జరిగిన హత్యల్ని కూడా ఈ తీర్మానంలో ప్రస్తావించారు. జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో పండిట్ సమాజానికి చెందిన ప్రజలు ఇప్పటికీ ఉగ్రవాదం, బెదిరింపుల ముప్పును ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, వారికి తగిన రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. భారత్, బ్రిటన్ మధ్య దీర్ఘకాలికంగా బలమైన, నిర్మాణాత్మక ద్వైపాక్షిక సంబంధాల ప్రాముఖ్యతను కూడా ఈ తీర్మానం నొక్కి చెప్పింది. బ్రిటన్ సాంస్కృతిక, సామాజిక, పౌర జీవనంలో అక్కడ నివసిస్తున్న జమ్మూకశ్మీర్ సంతతి ప్రజల సహకారాన్ని యూకే పార్లమెంట్ తీర్మానంలో కొనియాడింది. బ్రిటన్‌లో శాంతియుతంగా నిర్వహించే జమ్మూకశ్మీర్ విలీన దినోత్సవ కార్యక్రమాల్ని కూడా తీర్మానం స్వాగతించింది. ఇలాంటి కార్యక్రమాలు చరిత్రపై భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడానికి ఉపయోగపడతాయని వివరించింది. చివరగా జమ్మూకశ్మీర్ అంశంపై అంతర్జాతీయ నిబంధనల్ని, సార్వభౌమ సరిహద్దులను పరస్పరం గౌరవిస్తూ, సమాజంలో సామరస్యం పెంపొందించేలా నిర్మాణాత్మక చర్చలు జరగాలని ఈ తీర్మానం పిలుపునిచ్చింది. ఈ తీర్మానానికి యూకేలో కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ ప్రధాన స్పాన్సర్‌గా (తీర్మానం ప్రతిపాదకుడు) ఉన్నారు. ఆయన హారో ఈస్ట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. డెమొక్రటిక్ యూనియనిస్ట్ పార్టీ ఎంపీ జిమ్ షానన్, లేబర్ పార్టీ ఎంపీ గిల్ ఫర్నిస్ కూడా ఈ తీర్మానంపై సంతకాలు చేశారు. పార్లమెంట్ రికార్డ్స్ ప్రకారం బాబ్ బ్లాక్‌మన్ 2026, అక్టోబర్ 12న ఈ తీర్మానంపై సంతకం చేయగా, జిమ్ షానన్, గిల్ ఫర్నిస్ అక్టోబర్ 13న సంతకాలు చేశారు. జమ్మూకశ్మీర్ విలీన దినోత్సవానికి ముందు బ్రిటన్ పార్లమెంటులో ఈ తీర్మానం ప్రవేశపెట్టడం ద్వారా ఆ ప్రాంతంలో భారత సార్వభౌమత్వం, ఉగ్రవాద సమస్య, భారత్– బ్రిటన్ సంబంధాలు వంటి అంశాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఇక ఇది పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఒక ఎర్లీ డే మోషన్. ఇలాంటి తీర్మానాలు సాధారణంగా ఎంపీలకు ఏదైనా అంశంపై తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేయడానికి ఉపయోగపడతాయి. ఇక్కడ బ్రిటిష్ పార్లమెంటులో వేర్వేరు ఎంపీలు తమ భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేసినప్పటికీ, బ్రిటన్ సర్కార్ మాత్రం ఎప్పుడూ ఈ విషయం తటస్థ వైఖరిని అవలంబిస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967